http://www.agnidharanews.com

# అగ్నిధార

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను


ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## ఎడ్యుకేషన్, టెక్నాలజీ రంగాల్లో
# సహకారం

- బ్రిటిష్ హైకమిషనర్‌తో సీఎం రేవంత్ భేటీ... చర్చించిన అంశాలివే
- యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీకారం
- యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలి
- తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు వివరించిన సీఎం రేవంత్



హైదరాబాద్

భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు ఇచ్చేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి - మిగతా3లో



## విపక్షాలకు అవకాశమిస్తే.. చొరబాటుదారులతో బిహార్ నిండిపోతుంది

- కేంద్ర మంత్రి అమిత్ షా
- భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసింది
- బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారు



## రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం

- రాహుల్ ఆరోపణలపై ఈసీ రియాక్షన్.. పటాకులే పేలాయంటూ సెటైర్లు
- సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటునూ తొలగించడం లేదు
- "ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ నిష్పక్షపాతంగా పనిచేస్తోంది.



## దమ్ముంటే జూబ్లీహిల్స్‌లో
# గెలిచి చూపించు

- కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్...
- బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు రెండు పర్యాయాలు బుద్ధి చెప్పారు
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెప్తారు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్ మీద బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తాం

ఖమ్మం

నేటి పేదోడి ప్రభుత్వం సంక్షేమ పథకాలు తెస్తుంటే.. కొంతమంది విషం కక్కుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. పాముకు కోరల్లో విషం ఉంటే, కొందరి నాయకులకు ఒళ్ళంతా విషం ఉంటుందని విమర్శించారు. ఎదులాపురం మున్సిపాలిటీ వరంగల్ - మిగతా3లో



## 100 శాతం ఆధారాలున్నాయ్

- ఓట్ల దొంగలకు రక్షగా.. సీఈసీపై రాహుల్ సంచలన ఆరోపణలు
- ఓట్ల చోరీ గురించి ఈసీ నుంచి మాకు సమాచారం వస్తోంది. చాలా చోట్ల మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారు
- సాఫ్ట్‌వేర్‌ను వాడి.. ఓటర్ ఐడీలను తొలగిస్తున్నారు: రాహుల్ గాంధీ ఆరోపణలు
- "ఈ ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు

## బతుకమ్మ, దసరాకు
# ప్రత్యేక బస్సులు

### ఏడువేల పైచీలుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

- సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ నెల 27 నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం
- బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి సంస్థ సంసిద్ధంగా ఉంది.
- గత దసరా కంటే ఈ సారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం
- రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం.



హైదరాబాద్

బతుకమ్మ, దసరా సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏడువేల పైచీలుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిందని సంస్థ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను నడిపేందుకు సిద్ధం కాగా.. అందులో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక బస్సు సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ నెల 27 నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా - మిగతా3లో



## అఫ్గాన్ ఉగ్రస్థావరంగా మారకూడదు

- "భారత్-అఫ్గాన్ మధ్య సాంస్కృతిక బంధం ఉంది
- ఘర్షణలతో దెబ్బతిన్న దేశంలో శాంతి, స్థిరత్వానికి కృషి చేసే విషయంలో భారత ప్రభుత్వం ఆసక్తిగా ఉంది
- ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ వెల్లడి

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను
# కాపాడుకోవాలి

- "హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ మాత్రమే కాదు..
- నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది
- నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



హైదరాబాద్:

నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమవుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. "హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ మాత్రమే కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది. నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - మిగతా3లో



## నేపాల్‌లో శాంతి స్థాపనకు అండగా ఉంటాం

- సుశీలా కార్కికి మోదీ హామీ.. ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుంది
- సుశీలా కార్కితో అద్భుతమైన సంభాషణ జరిగింది
- నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం
- శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు మోదీ వెల్లడి

## 30 రకాల్లో 11 వస్తువుల
# రేట్లలో భారీ తగ్గుదల

- పాలు, ప్రాసెస్ చేసిన ఆహారం వంటి నిత్యావసరాలతో పాటు వాహనాలు, బ్యూటీ సేవలు చౌకగా మారే అవకాశం
- ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ రేటింగ్స్ గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడి



# రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం

**న్యూఢిల్లీ:** ఓట్ల చోరీ పేరిట కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ చేసిన సంచలన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల స్పందించింది. ఆన్‌లైన్‌లో ఓట్లు ఎవరూ తొలగించలేరని ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. అదే సమయంలో మరోవైపు.. బీజేపీ సైతం ఆయన చేసిన ఆరోపణలపై వ్యంగ్యాస్త్రాలు సంధించింది. రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారం.. అవాస్తవం. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటునూ తొలగించడం లేదు అని ఈసీ స్పష్టం చేసింది. అదే సమయంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓట్ల తొలగింపు ప్రయత్నాలను మాత్రం అంగీకరించింది. "ఆ సమయంలో కర్ణాటకలోని ఆలంద్ శాసనసభ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించేందుకు కొన్ని విఫలయత్నాలు జరిగాయి. ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి ఎన్నికల సంఘం స్వయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరిపింది" అని పేర్కొంది. మరోవైపు రాహుల్ గాంధీ చేసిన ఓట్ల దొంగతనం.. నకిలీ ఓట్ల చేర్పు ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఆయన బాంబు పేలలేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ భారత్‌ను బంగ్లాదేశ్, నేపాల్ లాంటి పరిస్థితుల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నారు అని మండిపడ్డారు. "ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ నిష్పక్షపాతంగా పనిచేస్తోంది. కానీ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తూ..



ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నారు. ఆయన నేతృత్వంలో కాంగ్రెస్ సుమారు 90 ఎన్నికల్లో ఓడిపోయింది. ఆ వైరాగ్యంతోనే ఆయన అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని ఠాకూర్ విమర్శించారు. హైడ్రోజన్ బాంబ్ పేలుస్తానన్న రాహుల్.. చివరికి పటాకులతోనే సరిపెట్టారు. ఆరోపణలే ఆయన రాజకీయ ఆభరణంగా మారాయి. కోర్టులు క్షమాపణలు కోరడం, మందలించడం ఆయనకు అలవాటైపోయింది అని అనురాగ్ ఠాకూర్ ఎద్దేవా చేశారు.

# 100 శాతం ఆధారాలున్నాయ్

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘంపై మరోసారి సంచలన ఆరోపణలకు దిగారు. ఓట్ల దొంగతనం ఒక పథకం ప్రకారమే జరుగుతోందని.. ఆ దొంగలను రక్షించే ప్రయత్నంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఉన్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గురువారం న్యూఢిల్లీలోని ఇందిరా భవన్ ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని.. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు.

**100 శాతం ఆధారాలున్నాయ్**

ఓట్ల చోరీ గురించి ఈసీ నుంచి మాకు సమాచారం వస్తోంది. చాలా చోట్ల మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఉద్దేశపూర్వకంగానే లక్షల ఓట్లను తొలగించారు. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోనూ పెద్ద ఎత్తున ఓట్లు తొలగించారు. కర్ణాటక ఓటర్లకు లింక్ చేసిన ఫోన్ నెంబర్లన్నీ తప్పుడువే. కాంగ్రెస్‌కు బలమున్న ప్రాంతాల్లోనే ఓట్ల తొలగింపు జరిగింది. ఓట్లను తొలగించేందుకు కొందరు వ్యవస్థను హైజాక్ చేస్తున్నారు. ఫేక్ లాగిన్‌తో కాంగ్రెస్ సానుభూతి ఓట్లను తొలగించారు. ఇవన్నీ ఆరోపణలు కాదు..

**పక్కా ఆధారాలతో చెబుతున్నా..**

ఎవరో 6018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారు.




2023 ఎన్నికల్లో అలంద్‌లో మొత్తం ఎన్ని ఓట్లు తొలగించారో మాకు తెలియదు. ఈ సంఖ్య 6018 కంటే చాలా ఎక్కువ, కానీ 6018 ఓట్లను తొలగిస్తూ ఒకరు చిక్కారు, ఇది యాదృచ్ఛికంగా జరిగింది. అక్కడ బూత్ స్థాయి అధికారి తన మామ ఓటు తొలగించారని చూసి, తన మామ ఓటును ఎవరు తొలగించారో విచారించగా, ఓటు తొలగించిన వ్యక్తి తన పొరుగువాడని తేలింది. అతను తన పొరుగువారిని అడగ్గా, నేను అలా చేయలేదని చెప్పారు. ఓటు తొలగించిన వ్యక్తికి కానీ, ఎవరి ఓటు తీసేశారో వారికి కానీ దీని గురించి తెలియదు. మరెవరో ఈ ప్రక్రియను హైజాక్ చేసి ఓటును తొలగించారు."రాహుల్ గాంధీ కర్ణాటకకు చెందిన కొంతమంది వ్యక్తుల ఉదాహరణ ఇచ్చారు.

**సీఈసీపై సంచలన ఆరోపణలు**

ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నవారిని కాపాడుతోంది. అధికారులకు తెలియకుండా జాబితా నుంచి ఓట్లు ఎలా పోతాయి?. కేవలం కాంగ్రెస్ ఓటర్లే టార్గెట్‌గా ఇదంతా నడుస్తోంది. కర్ణాటక సీఐడీ ఓట్ల తొలగింపు వివరాలు 18సార్లు అడిగినా ఈసీ స్పందించడం లేదు. మాకు ఓట్ల తొలగింపు ఐడీల వివరాలు, ఓటీపీలు కావాలి. వారం లోగా సీఐడీ అడిగిన వివరాలు అందించాలి.

**ఓట్ల దొంగలను రక్షిస్తూ..**

కర్ణాటక అలంద్‌లో గోదాబాయ్ పేరుతో 18 ఓట్లు తొలగించారు . మహారాష్ట్ర రాజురా నియోజకవర్గంలో 6,851 ఫేక్ ఓట్లు కలిపారు. కర్ణాటక, యూపీ, మహారాష్ట్ర, హర్యానాలో ఒకే రీతిలో ఓట్ల తొలగింపు జరిగింది. సెంట్రలైజ్డ్ వ్యవస్థ ద్వారా పథకం ప్రకారం రాష్ట్ర ఎన్నికల్లో ఓట్లు డిలీట్ చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే వ్యవస్థ ఆ పని చేయడం లేదు. ఓట్ల దొంగలను సీఈసీ రక్షిస్తోంది. అందుకే ప్రతిపక్ష నేతగా నేను ప్రజల ముందు ఉంచుతున్నా ఓటు చోరీ అనేది ప్రజాస్వామ్యంపై అణుబాంబ్ లాంటిది. కానీ ఇప్పుడు హైడ్రోజన్ బాంబ్ పేలబోతోంది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నవాళ్లను ఈసీ కాపాడుతోంది. ఓట్లు చోరీ చేస్తున్న వారిని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రక్షిస్తున్నారు. అన్నింటికీ మా దగ్గర ఆధారాలున్నాయ్. ఎన్నికల వ్యవస్థలో అక్రమాలను కోర్టులు పరిశీలించాలి. ఓట్ల చోరీపై న్యాయ వ్యవస్థ దృష్టి సారించాలి అని రాహుల్ గాంధీ కోరారు. ఈ క్రమంలో ఆధారాల పేరిట పలువురు ఓటర్లతో మాట్లాడించిన ఆయన, ఓట్ల అవకతవకల పేరిట జరిగిన అంశాలనూ మీడియా ముందు ప్రవేశపెట్టారు.

# అఫ్గాన్ ఉగ్రస్థావరంగా మారకూడదు

**ఇంటర్నెట్‌డెస్క్:** లష్కరే తయ్యిబా, జైషే మహమ్మద్ సహా ఐరాస ప్రకటిత ఉగ్రసంస్థలు అఫ్గానిస్థాన్‌లో కార్యకలాపాలు సాగించకుండా చూడాలని ప్రపంచ దేశాలకు భారత్ పిలుపునిచ్చింది. ఆ దేశంలో భద్రతా పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నట్లు ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ వెల్లడించారు. అఫ్గానిస్థాన్‌పై ఐరాస భద్రతామండలిలో జరిగిన సమావేశం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్-అఫ్గాన్ మధ్య సాంస్కృతిక బంధం ఉంది. ఘర్షణలతో దెబ్బతిన్న దేశంలో శాంతి, స్థిరత్వానికి కృషి చేసే విషయంలో భారత ప్రభుత్వం ఆసక్తిగా ఉంది. అఫ్గాన్‌కు సంబంధించిన కీలక అంశాలపై అంతర్జాయంగా, ప్రాంతీయంగా ఏకాభిప్రాయం, సహకారం ఉండాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాం. ఆ దిశగా మా ప్రయత్నాలు అంతర్జాతీయ వేదికలపై ప్రతిబింబిస్తున్నాయి" అని హరీశ్ పేర్కొన్నారు. అలాగే అఫ్గాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రితో మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ రెండుసార్లు చర్చలు జరిపిన విషయాన్ని గుర్తుచేశారు. ఇదిలా ఉంటే.. ఏప్రిల్



22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిని ఆ దేశం తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే.

**పాక్-సౌదీ రక్షణ ఒప్పందం.. భారత్ స్పందన ఇదే**

అఫ్గాన్‌లో ఇటీవల భారీ భూకంపం సంభవించింది. ప్రకృతి విపత్తులు, పేదరికం, వ్యాధులు, ఆహార కొరత వంటి సమస్యలతో బాధపడుతోన్న అక్కడి ప్రజలకు సాయం అందించాల్సిన సమయం ఆసన్నమైందని హరీశ్ అన్నారు. ఇటీవలి భూకంపం తర్వాత తక్షణమే స్పందించిన దేశాల్లో భారత్ కూడా ఉంది. ఆహారంతో ఔషధాలు, దుప్పట్లు, జనరేటర్లు, టెంట్లు వంటివాటిని పంపించింది. రానున్న రోజుల్లో ఆ దేశానికి మన నుంచి మరింత సాయం అందనుందని హరీశ్ చెప్పారు. తమ సైన్యంపై దాడులు చేస్తున్న బలోచ్ లిబరేషన్ ఆర్మీ దాని అనుబంధ మజీద్ బ్రిగేడ్‌లపై పాకిస్థాన్ చర్యలను తీవ్రం చేసింది. ఆ రెండింటిని ఉగ్రసంస్థలుగా ప్రకటించాలని ప్రతిపాదించింది. దీనికి చైనా కూడా వంతపాడటం గమనార్హం. పాక్ రాయబారి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. ఐఎస్ఐఎల్-కె, అల్‌ఖైదా, తెహ్రిక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్, బలోచ్ దాని అనుబంధ మజీద్ బ్రిగేడ్ వంటి ఉగ్రవాద సంస్థలు అఫ్గాన్ కేంద్రంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అక్కడ దాదాపు 60కి పైగా ఉగ్రవాద శిబిరాలు సీమాంతర దాడులకు పాల్పడుతున్నాయని తెలిపారు. కాగా.. బీఎల్ఏ, మజీద్ బ్రిగేడ్‌లను అమెరికా ఇప్పటికే విదేశీ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది.

## నేపాల్‌లో శాంతి స్థాపనకు అండగా ఉంటాం

**ఇంటర్నెట్‌డెస్క్:** సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టుడికిన నేపాల్‌లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటును రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.



## రెండు నెలల్లో సుంకాల సమస్యకు పరిష్కారం

**చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ నాగేశ్వరన్ ఆశాభావం!**

భారత్-అమెరికా మధ్య సుంకాల వివాదం రాబోయే రెండు నెలల్లో పరిష్కారమవుతుందని చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ వీ అనంత నాగేశ్వరన్ విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్‌పై విధించిన సుంకాలను అమెరికా ఉపసంహరించుకునే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎగుమతిదారులకు ఊరట కలిగించేలా పరస్పర సుంకాలను 25శాతం నుంచి దాదాపు 15శాతానికి తగ్గించేందుకు చర్చలు జరుగుతున్నాయని నాగేశ్వరన్ తెలిపారు. కోల్‌కతాలో మర్చంట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహించిన కార్యక్రమంలో సీఈఏ ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు సమాచారం ఏదీ లేదని.. ఇది తన వ్యక్తిగత అభిప్రాయ మన్నారు. రాబోయే రెండు నెలల్లో సుంకాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. యూఎస్ విధించిన సుంకాలకు పరిష్కారం దొరికే అవకాశం ఉందని.. ఈ దిశగా రెండు ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు. సుంకాలు 10శాతం, 15శాతానికి పరిమితమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం భారత్ ఎగుమతుల విలువ 850 బిలియన్ డాలర్లు ఉండగా.. రాబోయే రోజుల్లో ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని.. జీడీపీల్లో ఎగుమతుల వాటా 25శాతంగా ఉందన్నారు. ఇది ఆరోగ్యకరమైన ఆర్థిక వ్యవస్థను సూచిస్తోందని నాగేశ్వరన్ తెలిపారు. అయితే, ఇటీవల అమెరికా భారత్ ఎగుమతులపై 50శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే.



## దిశాపటాని ఇంటిపై కాల్పులు జరిపిన గ్యాంగ్ ఎన్ కౌంటర్

**లక్నో :** బాలీవుడ్ హీరోయిన్ దిశా పటానికి సొంత ఊరు అయిన బరేలీలోని వారి ఇంటిపై కాల్పులు జరిపిన ఇద్దరు నిందితుల్ని పోలీసులు ఎన్ కౌంటర్ లో చంపేశారు. తామే కాల్పులు జరిపామని గోల్డీ బ్రార్ గ్యాంగ్ ప్రకటించుకుంది. యూపీ సీఎం ఆదిత్యనాథ్ ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్నారు. నిందితుల్ని వదిలి పెట్టబోమని దిశాపటాని తండ్రి కి ఫోన్ చేసి మరీ స్వయంగా హామీ ఇచ్చారు. ఆయన హామీ ఇచ్చిన రెండు రోజుల్లోనే నిందితులు ఎన్ కౌంటర్ అయ్యారు. బాలీవుడ్ నటి దిశా పటాని తల్లిదండ్రుల నివాసం ముందు జరిగిన కాల్పుల ఘటనలో నిందితులు పోలీసులతో ఎదురుకాల్పుల్లో చనిపోయారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు గాజియాబాద్‌లో రవీంద్ర అలియాస్ కుల్లు , అరుణ్ ఉన్నట్లుగా గుర్తించారు. వారిని పట్టుకునేందుకు వెళ్లారు. అయితే వారిద్దరూ కాల్పులు జరిపి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఎదురు కాల్పులు జరిపి వారిని పట్టుకున్నారు.కానీ బుల్లెట్ గాయాలతో వారు చనిపోయారు. ఈ ఇద్దరు గోల్డీ బ్రార్ , రోహిత్ గోదారా గ్యాంగ్‌కు చెందినవారిగా తేలింది. శుక్రవారం అర్ధరాత్రి సుమారు మూడున్నర గంటలకు బరేల్లీలోని సివిల్ లైన్స్‌లో దిశా పటాని తల్లిదండ్రుల ఇల్లు ముందు ఇద్దరు బైక్ రైడర్లు దిశా పటాని ఇంటికి వచ్చారు. కుక్క వారిని చూసి అరవడంతో రిటైర్డ్ ఆఫీ అయిన దిశా పటాని తండ్రి జగదీష్ పటాని బాల్కనీకి వచ్చారు. వారిని ప్రశ్నించగా, ఒక నిందితుడు "కిల్ హిం" అని చెప్పి, విదేశీ తయారీ గన్‌తో 7 రౌండ్లు కాల్పులు జరిపారు. ఇందులో రెండు ఏరియల్ షాట్స్. జగదీష్ పోలీసు కావడంతో పిల్లర్ వెనుక దాక్కుని తప్పించుకున్నారు. ఇంట్లో జగదీష్, తల్లి పద్మ, సోదరి ఖుష్బూ, సోదరుడు సూర్యాంశ్ ఉన్నారు. దిశా ఆ సమయంలో ముంబైలో ఉన్నారు. ఎవరూ గాయపడలేదు. ఘటన తర్వాత కెనడాలో దాగి ఉన్న గ్యాంగ్‌స్టర్, రోహిత్ గోదారా గ్యాంగ్ సోషల్ మీడియాలో తమ పనేనని ప్రకటించుకుంది. "జస్ట్ ట్రైలర్" అని హెచ్చరించారు. జగదీష్ పటాని ఫిర్యాదు మేరకు బరేల్లీ పోలీస్ ఈఎఫ్ఐ నమోదు చేశారు. 5 టీమ్స్ ఏర్పాటు చేసి, అలుబ ఫుటేజ్ స్కాన్ చేశారు. నిందితుల్ని గుర్తించి.. పట్టుకునేందుకు ప్రయత్నించడంతో ఎన్ కౌంటర్ జరిగింది.

## విపక్షాలకు అవకాశమిస్తే.. చొరబాటుదారులతో బిహార్ నిండిపోతుంది



**ఇంటర్నెట్ డెస్క్:** ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటుదారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. "బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటుదారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా" అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీవల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## పాక్-సౌదీ రక్షణ ఒప్పందంపై భారత్ స్పందన ఇదే..




**న్యూఢిల్లీ:** పాకిస్తాన్- సౌదీ అరేబియా మధ్య వ్యూహాత్మక రక్షణ ఒప్పందం కుదరడంపై భారత్ స్పందించింది. ఆ ఇరు దేశాల ఒప్పందంలో వివరాల ప్రకారం.. ఇరు దేశాలలోని ఎవరిపైన దాడి జరిగినా.. అది ఇరు పక్షాలపైన జరిగిన దాడిగానే పరిగణిస్తారు. అప్పుడు ఆ ఇరు పక్షాలు సమానంగా ప్రత్యర్థితో పోరాడుతాయని పేర్కొన్నారు. దీనిపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఆ ఒప్పందపు పరిణామాలను అర్థం చేసుకునేందుకు అధ్యయనం చేస్తామని వెల్లడించింది. 'సౌదీ అరేబియా- పాకిస్తాన్ మధ్య కుదిరిన పరస్పర వ్యూహాత్మక రక్షణ ఒప్పందంపై సంతకం చేసినట్లు వచ్చిన నివేదికలను చూశాం. రెండు దేశాల మధ్య కుదిరిన దీర్ఘకాలిక ఒప్పందాన్ని అధికారికం చేసే పరిణామ ప్రక్రియ పరిశీలనలో ఉందని భారత ప్రభుత్వానికి తెలుసు. మన జాతీయ భద్రతతో పాటు ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వంపై ఈ పరిణామం వలన వచ్చే చిక్కులపై అధ్యయనం చేస్తాం. భారతదేశ జాతీయ ప్రయోజనాలను కాపాడేందుకు, అన్ని రంగాలలో సమగ్ర జాతీయ భద్రతను నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని మీడియా ప్రశ్నకు సమాధానంగా విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. సౌదీ క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు పాకిస్తాన్ ప్రధాని.. రియాద్‌ను సందర్శించారు అక్కడి అల్-యమామా ప్యాలెస్‌లో సౌదీ యువరాజు షరీఫ్‌ను కలిశారు. సౌదీ అరేబియా - పాకిస్తాన్ మధ్య పరస్పర రక్షణ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం, రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని అభివృద్ధి చేయడం, ఏదైనా దురాక్రమణకు వ్యతిరేకంగా ఉమ్మడి పోరాటాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందని ఒప్పందపు ప్రకటన వెల్లడించింది. పహల్గామ్ ఉగ్రదాడి.. భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత.. పాక్- సౌదీల మధ్య కుదిరిన ఈ ఒప్పందం కీలకమైనదిగా భావిస్తున్నారు.

# త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ లో తీన్మార్ వార్ లోడింగ్ అవుతోంది. బైపోల్ చుట్టూ క్రమంగా మ్యాటర్ వేడెక్కుతోంది. డిసెంబర్ లోగా ఎన్నిక జరగాల్సి ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అలర్ట్ అవుతున్నాయి. క్యాడర్ ను రెడీ చేస్తున్నాయి. రివ్యూలతో స్పీడ్ పెంచేస్తున్నాయ్. మాగంటి మరణంతో వస్తున్న ఈ బైపోల్ పొలిటికల్ గా ఉత్కంఠ పెంచుతోంది. గతంలో మునుగోడు బైపోల్ కు ఏమాత్రం తగ్గకుండా పాలిటిక్స్‌లోడ్ అవుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ ఎస్, బీజేపీకి ప్రతిష్టాత్మకం. జూబ్లీహిల్స్ బైపోల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ 3 పార్టీలతు చాలా ప్రతిష్ఠాత్మకంగా మారిపోయింది. ప్రజల్లో పట్టు పెరిగిందని నిరూపించుకోవడం కాంగ్రెస్ కు ముఖ్యం. మొన్న కంటోన్మెంట్ పోయింది.. ఇప్పుడు జూబ్లీహిల్స్ కూడా పోతే పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోతుందన్న భయం బీఆర్ఎస్ ది. ఇక్కడ గెలవకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన వైబ్రేషన్ కంటిన్యూ చేయడం కష్టమని బీజేపీ అనుకుంటోంది. పైగా వచ్చేది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్స్. గ్రేటర్ పరిధిలో బీజేపీ క్రమంగా పుంజుకుంటోంది. ఇక్కడ గెలుపు ఆ పార్టీకే కాదు.. మిగితా పార్టీలకూ చాలా కీలకం. అందుకే జూబ్లీహిల్స్ లో పొలిటికల్ గేమ్ షురూ కాబోతోంది. దసరా తర్వాత రిలీజ్. జూబ్లీహిల్స్ బస్తీలన్నీ మార్మోగిపోవాల్సిందంతే. ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ లోనే మకాం వేసేలా స్కెచ్చులు రెడీ అవుతున్నాయ్. సో ఎప్పుడూ లేనంత పొలిటికల్ హీట్ ఖాయమైపోయింది. మరి జూబ్లీహిల్స్ జనం పల్స్ ఎటువైపు? జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు కోసం ఏ పార్టీ వ్యూహం ఎలా ఉంది? ఏ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువున్నాయ్? ఇప్పుడు వన్ బై వన్ డీ కోడ్ చేద్దాం. అసలు బలమైన అభ్యర్థుల వేట ముగిసిందా? బస్తీమే సవాల్ అంటారా? ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ ప్రచారంలో దిగాల్సిందేనా? అంటే అవునన్న సమాధానమే వస్తోంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పొలిటికల్ స్కెచ్ లు ఎలా ఉన్నాయ్? గతంలో కంటోన్మెంట్ బైపోల్ లో బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు గెలిచి సత్తా చాటింది. అక్కడ శ్రీగణేష్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు కూడా సేమ్ సిచ్యువేషన్. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ గెలిచిన స్థానం. మాగంటి గోపీనాథ్ మరణంతో బైపోల్ వస్తోంది. మరి అక్కడ కూడా పాగా వేసేలా కథ మార్చాలనుకుంటోంది. నిజానికి బైపోల్స్ లో సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే ఎడ్జ్ ఉంటుంది. ఆ అనుకూలతను పార్టీ విజయం దిశగా మలచుకోవాలనుకుంటోంది. డివిజన్ల ఇన్‌ఛార్జిల మీటింగ్‌లో దిశానిర్దేశం. జూబ్లీహిల్స్ బైపోల్ కోసం ముగ్గురు మంత్రులు, అన్ని కార్పొరేషన్ల ఛైర్మన్లను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. తుమ్మల, పొన్నం, వివేక్ ముగ్గురు మంత్రులకు ప్రచార వ్యూహాలు, నియోజకవర్గంలో గెలుపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ బైపోల్ కోసం సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లు రివ్యూ చేశారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే విషయం పార్టీ అధిష్టానం చూసుకుంటుందని, అయితే పార్టీ గెలుపుకోసం పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోలింగ్ బూత్ ల వారీగా ప్రచార ప్రణాళికలను రెడీ చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలన్నారు. సో కాంగ్రెస్ నుంచి ముగ్గురు నలుగురి పేర్లు వినిపిస్తున్నా నవీన్ యాదవ్ వైపే మొగ్గు చూపుతున్నట్లుగా తెలిసింది. ప్రజల్లో సానుకూలత నిరూపించుకునే టైం. తెలంగాణ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ పాలనపై ప్రజల్లో సానుకూలత ఉందని నిరూపించుకోవడానికి జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు చాలా కీలకం. తాము ఈ 20 నెలల్లో చేసిన కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్న సంకేతాలు రుజువు చేసుకోవాలంటే ఇక్కడ విక్టరీ ఇంపార్టెంట్ గా మారింది. దీంతో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేయవచ్చని భావిస్తోంది హస్తం పార్టీ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది. దీంతో బైపోల్స్ లో పట్టు సాధించి గ్రేటర్ పోల్స్ లో సత్తా చాటాలనుకుంటోంది. ప్రతి డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల ఛైర్మన్‌లను నియమించారు. పైగా ముగ్గురు మంత్రులు పొన్నం, తుమ్మల, వివేక్‌లతో సమన్వయం చేసుకోవడం, రెగ్యులర్ గా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సీఎం సూచించారు. ఇన్‌ఛార్జుల నుంచి వివరాలు అడిగిన సీఎం. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇన్‌ఛార్జులను సీఎం రేవంత్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో ఏమైనా లోపాలుంటే మార్పులు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పేదల్లో చాలా మందికి వైట్ రేషన్ కార్డులు కూడా ఇచ్చేశారు. పెండింగ్ రేషన్ కార్డుల్ని కూడా త్వరలో క్లియర్ చేసేలా చూసుకుంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి. అటు బీఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు ఇంపార్టెంట్ గా మారింది. నిజానికి సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యుల్నే ఏకగ్రీవం చేసే సంప్రదాయం గతంలో ఉండేది. కానీ కేసీఆర్ వచ్చాక.. అలాంటి సంప్రదాయానికి చెక్ పెట్టారు. గతంలో అభ్యర్థిని పెట్టారు. దీంతో ఇప్పుడు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోయినా.. మిగితా పార్టీలు పోటీ పెడుతున్నాయి. తాజాగా జూబ్లీహిల్స్ లో అభ్యర్థిని బీఆర్ఎస్ ప్రకటించకపోయినా మాగంటి గోపీనాథ్ భార్య పేరునే పరిశీలిస్తున్నారంటున్నారు. మాగంటి కుమార్తెలు నియోజకవర్గంలో ఇప్పటికే అందరినీ కలుస్తున్నారు. ఇప్పటికే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కంటోన్మెట్ ఉప ఎన్నికలో సిట్టింగ్ స్థానాన్ని చేజార్చుకోవడం, లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవకపోవడం బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారింది. మరోవైపు ఇటీవల కవిత సస్పెన్షన్ వ్యవహారం కూడా తీవ్ర దుమారం రేపింది. బీఆర్ఎస్ లో అవినీతి వ్యవహారాలపై ఆమె మాట్లాడడంతో పార్టీ ప్రతిష్ఠ మసకబారుతున్న పరిస్థితి. ఈ క్రమంలోనే వస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం గులాబీ పార్టీకి చాలా కీలకంగా మారింది. కొన్ని సర్వేల్లో తమకే అనుకూలంగా రిజల్ట్ వస్తోందని ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ప్రచారాలు చేసుకుంటోంది. జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా బీజేపీ అడుగులు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ లో గెలవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు సాధించడం ఆ పార్టీకి కొత్త జోష్ తెచ్చింది. ఈ ఊపును కొనసాగించడం కమలం పార్టీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవలే తెలంగాణ బీజేపీ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన ఎన్ రామచందర్‌రావుకు ఈ ఎన్నికలు తొలి సవాల్ గా మారబోతున్నాయి. పార్టీ అభ్యర్థి విజయంతో విక్టరీ షురూ చేయాలన్న టార్గెట్ తో ఉన్నారు. అయితే అభ్యర్థి ఎంపిక విషయంలో, ప్రచార సన్నాహక సమావేశాల్లో పార్టీ కాస్త స్లోడౌన్ అయినట్లుగా కనిపిస్తోంది

# తీన్మార్ పార్టీకి స్పేస్ ఉందా



**హైదరాబాద్ :** ఇప్పట్లో తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల మినహా చెప్పుకునే స్థాయిలో ఎలక్షన్స్ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ పార్టీల ఏర్పాటు అనేది దాదాపు కష్టమనే చెప్పాలి. కానీ తెలంగాణలో ఇప్పుడు ఎన్నికలకు ముందు ఉన్నట్టుగా వాతావరణం ఉంది. పైగా నాయకులు పోటా పోటీగా రాజకీయ పార్టీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ అయిన కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తారని వార్తలు వచ్చాయి. అయితే ఇంతవరకు ఆ పార్టీ విషయంలో క్లారిటీ రాలేదు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తానని కొంతకాలంగా అంటున్నారు. చివరికి ఆ మాట నిలబెట్టుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన ఆయన కొంతకాలంగా పార్టీ వ్యవహార శైలి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కుల గణన విషయంలో అధికార పార్టీని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఓ సామాజిక వర్గాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆయన వ్యవహార శైలి పట్ల ఆగ్రహం గా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసింది. పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత తీన్మార్ మల్లన్న అనేక రకాలుగా తన రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నాలు చేశారు. చివరికి రాజకీయ పార్టీని ప్రకటించారు. దానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీగా పేరు పెట్టారు. బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా తన పార్టీ ఉంటుందని తీన్మార్ మల్లన్న ప్రకటించారు. భారీగా వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి తాజ్ బంజారా హోటల్లో తన పార్టీ పేరును ప్రకటించారు తీన్మార్ మల్లన్న.తీన్మార్ మల్లన్న రాజకీయ పార్టీ పెట్టడం ఆశ్చర్యం కాకపోయినప్పటికీ.. ఆయన ఎంతవరకు ఈ పార్టీని నడపగలుగుతారు.. ఎంతవరకు నిలబడగలుగుతారు అనేది ఇక్కడ ప్రధాన ప్రశ్న. ఎందుకంటే తీన్మార్ మల్లన్న రాజకీయ ప్రయాణం స్థిరంగా లేదు. మొదట్లో ఆయన బిజెపిలో చేరారు. ఆ తర్వాత కొద్ది రోజులకే బయటికి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అందులో కూడా ఇమడ లేకపోయారు. బిజెపిలో చేరే ముందు ఆయన మీద కేసులు ఉండేవి. బిజెపిలో చేరిన తర్వాత బయటికి రాగలిగారు. అలాగని బిజెపిలో కూడా ఆయన స్థిరంగా ఉండలేకపోయారు. కొంతకాలానికే మళ్లీ కాంగ్రెస్లోకి వెళ్లిపోయారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఆయన తన నిరసన స్వరాన్ని వినిపించడం మొదలుపెట్టారు. ఇలా రెండు ప్రధాన పార్టీల నుంచి త్వరగా నే బయటికి వచ్చిన ఆయన కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడం ఒక రకంగా సంచలనమే అయినప్పటికీ.. దానిని ఎంతవరకు నిలుపుకుంటారనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్న.

## సిటీలో కేబుల్ కష్టాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో నెల రోజులుగా ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సేవలు తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొంటున్నాయి. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్స్‌ను అధికారులు కత్తిరించడంతో ఈ సమస్య తలెత్తింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేలాడే తీగలను తొలగించాలనే ఉద్దేశంతో తీసుకున్న చర్యలు, ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల సచివాలయం వంటి కీలక సంస్థల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విద్యుత్ స్తంభాలపై సుమారు 2 వేల కిలోమీటర్ల పొడవైన ఇంటర్నెట్, కేబుల్ టీవీ, మరియు టెలిఫోన్ కేబుల్స్ ఉన్నాయి. ఈ కేబుల్స్ నగర జీవనానికి అత్యవసరమైనవి. అయితే, వేలాడే తీగలు వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని, ఇటీవల రామాంతాపూర్‌లో జరిగిన ప్రమాదం వంటి సంఘటనలు జరుగుతున్నాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీని పరిష్కారంగా, కోర్టు ఆదేశాలతో అధికారులు కేబుల్స్‌ను తొలగిస్తున్నారు. కానీ, ఈ చర్యలు సమస్యను పరిష్కరించడానికి బదులు, సచివాలయం వంటి కీలక ప్రాంతాల్లో సేవల నిలిచిపోవడానికి దారితీశాయి. వర్క్ ఫ్రం హోం ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేసే క్రమంలో అధికారులు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. కేబుల్స్‌ను నిర్వహించే ఆపరేటర్లు లేదా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లపై చర్యలు తీసుకోవడానికి బదులు, అధికారులు కేబుల్స్‌ను నేరుగా కత్తిరించడం ద్వారా ప్రజలకు సేవలను ఆపేస్తున్నారు. ఇది ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తోంది. టీవీ ప్రసారాలు నిలిచిపోవడం, ఫోన్ సేవలు అందుబాటులో లేకపోవడం, మరియు ఆన్‌లైన్ తరగతులకు అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ చర్యలు చిన్న వ్యాపారాలను మూతపడే పరిస్థితికి తీసుకొస్తున్నాయి.ఇంటర్నెట్, టెలీకమ్యూనికేషన్ సేవలు నీటి, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరాలుగా మారాయి. చట్టప్రకారం, బిల్లులు చెల్లించే ప్రజలకు ఈ సేవలు అందించడం సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత. అయితే, అధికారుల నిర్ణయాలు ఈ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో సుప్రీం కోర్టు కూడా ఇంటర్నెట్ సేవలను అంతరాయం కలిగించడం ప్రజల హక్కుల ఉల్లంఘనగా పరిగణించింది. అయినప్పటికీ, హైదరాబాద్‌లో ఈ సమస్యకు పరిష్కారం కనిపించడం లేదు.

## బతుకమ్మ, దసరాకు ప్రత్యేక బస్సులు

-మొదటిపేజీ తరువాయి

ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది. అలాగే, తిరుగు ప్రయాణానికి సంబంధించి అక్టోబర్ 5, 6వ తేదిల్లోనూ రద్దీకి అనుగుణంగా బస్సులను సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ .. బతుకమ్మ, దసరా పండుగల దృష్ట్యా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి సంస్థ సంసిద్ధంగా ఉంది. గత దసరా కంటే ఈ సారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం. రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం. ముఖ్యంగా ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, కేపీహెచ్‌బీ, సంతోష్ నగర్, తదితర ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం షామియానాలు, కూర్చీలు, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. ప్రతి రద్దీ ప్రాంతం వద్ద పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నాం. ప్రయాణికుల రద్దీని బట్టి వారు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచుతారు. పోలీస్, రవాణా, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా సంస్థ అన్ని చర్యలు తీసుకుంటోంది." అని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు.

## ఎడ్యుకేషన్, టెక్నాలజీ రంగాల్లో సహకారం

-మొదటిపేజీ తరువాయి

అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం రేవంత్ వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్ ( %+ఘతీవ్ష్ట ఔఎఅఅ వాఘవఅ%), పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు.

## దమ్మింటే జూబ్లీహిల్స్‌లో గెలిచి చూపించు..

-మొదటిపేజీ తరువాయి

క్రాస్ రోడ్డులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వేదిక మీద నుంచి నాటి ప్రబుద్ధులను అడుగుతున్న.. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే మీకు కడుపు మంట ఎందుకని ఆయన ప్రశ్నించారు. పెదోడికి ఇల్లు కట్టించి ఉంటే మీకు ఈ పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు.

**బీఆర్ఎస్‌కు మరోసారి ప్రజలు బుద్ధి చెప్తారు..**

బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు రెండు పర్యాయాలు బుద్ధి చెప్పారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. వారి సోదరి, బిడ్డ సమస్యను సీఎం రేవంత్ రెడ్డికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మూడున్నర సంవత్సరాల తర్వాత జరిగే ఎన్నికల గురించి ట్విట్టర్ టిల్లు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. 'మీ పార్టీ శాసన సభ్యులు ఆరోగ్యం బాగాలేక చనిపోయారు. దానికి 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. మీకు ఉన్న పరిజ్ఞానం, విజన్ గురించి నేను మాట్లాడను.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచి చూపించు' అని కేటీఆర్‌కు సవాల్ విసిరారు.

**నువ్వెంత బచ్చా గాడివి...**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్ మీద బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తామని మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. మూడున్నర సంవత్సరాల తర్వాత కేటీఆర్ ఇండియాలో ఉంటారో.. బ్యాగ్ సర్దుకుని విదేశాలకు వెళ్తారో చూడాలని ఎద్దేవా చేశారు. జూబ్లిహిల్స్ ఎన్నిక తర్వాత మీ పార్టీ స్థానం ఏంటో చూడు నాయన ట్విట్టర్ టిల్లు కేటీఆర్ అంటూ.. విమర్శించారు. మీ దయ దాక్షిణ్యాలతో ఎవరు బి ఫామ్ తీసుకోలేదని పేర్కొన్నారు. మీ నాయన మూడు సార్లు వచ్చి ముక్కు నేలకు రాసిన ఏమి చేయలేక పోయారని, నువ్వెంత బచ్చా గాడివి అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఆషామాషీ పార్టీ కాదన్నారు. ఇచ్చిన మాట కోసం నిలబడి, నెరవేర్చే పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ పార్టీలో ఏ ఒక్కరు తప్పు చేయరని ఉద్ఘాటించారు. తల కిందులగా తపస్సు చేసిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ని సీట్లు వచ్చాయో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అవే సీట్లు వస్తాయని మంత్రి పొంగులేటి ధ్వజమెత్తారు.

**కేటీఆర్ కామెంట్స్..**

తంతే.. గారెలబుట్టలో పడినట్టు లక్కీలాటరీలో మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మళ్లీ పాలేరులో ఎలా గెలుస్తారో చూద్దామని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం తెలంగాణభవన్‌లో భద్రాచలం నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల భేటీలో పొంగులేటిపై కామెంట్స్ చేశారు. ఏడాది క్రితం పొంగులేటి ఇంటిపై జరిగిన ఈడీ దాడుల్లో దొరికిన డబ్బు గురించి కేంద్రంగానీ, ఆయనగానీ ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. 'పొంగులేటి బీజేపీతో కుమ్మక్కయ్యారా? బీజేపీతో కుమ్మక్కైన రేవంత్‌రెడ్డితో పొంగులేటి కలిసిపోయారా..?' అని నిలదీశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ మాటలకు ఇవాళ(గురువారం) మంత్రి పొంగులేటి బదులిచ్చారు.

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

ఇటీవల వర్షాల కారణంగా నాంపల్లిలో ఇద్దరు, సంతోష్‌నగర్‌లో ఒకరు నాలాలో కొట్టుకుపోవడం దురదృష్టకరం. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి.. నగర ప్రాధాన్యతను గుర్తుంచుకొని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలి. ఏ బస్తీకి వెళ్లినా వర్షపు నీరు, వరదలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ సిస్టం దెబ్బతిని.. తాగునీటిలో కలిసిపోతోంది. అన్నీ రిస్టోర్ చేసి శుభ్రం చేయాలి. స్కూల్స్, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించుకోవాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## 30 రకాల్లో 11 వస్తువుల రేట్లలో భారీ తగ్గుదల

**హైదరాబాద్ :** దేశంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో చేపట్టిన తాజా సంస్కరణల వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించనుంది. వినియోగదారులు ఎక్కువగా కొనుగోలు చేసే 30 రకాల వస్తువుల్లో 11 వస్తువులపై పన్ను రేట్లు తగ్గనున్నాయి. దీనివల్ల పాలు, ప్రాసెస్ చేసిన ఆహారం వంటి నిత్యావసరాలతో పాటు వాహనాలు, బ్యూటీ సేవలు చౌకగా మారే అవకాశం ఉందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ రేటింగ్స్ గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో వెల్లడించింది. ఈ మార్పుల వల్ల ఒక సగటు వినియోగదారుడి నెలవారీ ఖర్చులో మూడో వంతుపై సానుకూల ప్రభావం పడుతుందని అంచనా. ఈ ప్రధాన వస్తువులపై ప్రస్తుతం సగటున 11 శాతంగా ఉన్న జీఎస్టీ కొత్త విధానంలో 9 శాతానికి తగ్గుతుందని క్రిసిల్ లెక్కగట్టింది. ముఖ్యంగా తక్కువ, మధ్య ఆదాయ వర్గాల వారికి ఈ తగ్గింపు ఎంతగానో మేలు చేస్తుందని నివేదిక పేర్కొంది. అనేక గృహోపకరణాలు, ఆహార పదార్థాలపై పన్ను 0 శాతం లేదా 5 శాతం శ్లాబులోకి రావడంతో వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని తెలిపింది. ముఖ్యంగా కార్ల రంగంలో జీఎస్టీ రేట్లు గణనీయంగా తగ్గాయి. ఎంట్రీ లెవల్ చిన్న కార్లపై పన్ను 29 శాతం నుంచి ఏకంగా 18 శాతానికి తగ్గింది. దీనివల్ల ఈ కార్ల ధరలు సగటున 8 నుంచి 9 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. అదేవిధంగా, ప్రీమియం కార్లపై పన్ను 50 శాతం నుంచి 40 శాతానికి తగ్గగా, మధ్యశ్రేణి ఎస్‌యూవీల ధరలు 3.5 శాతం, ప్రీమియం ఎస్‌యూవీల ధరలు 6.7 శాతం మేర తగ్గుతాయని అంచనా వేసింది. అయితే, ఈ పన్ను తగ్గింపు ప్రయోజనాన్ని ఉత్పత్తిదారులు ఎంతవరకు వినియోగదారులకు బదిలీ చేస్తారన్న దానిపైనే ధరల తగ్గుదల ఆధారపడి ఉంటుందని క్రిసిల్ స్పష్టం చేసింది. ఈ ప్రభావం ఈ ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగవచ్చని పేర్కొంది. ఈ జీఎస్టీ హేతుబద్ధీకరణ ద్వారా సరళమైన పన్ను విధానం ఏర్పడటంతో పాటు, ధరలు తగ్గడం వల్ల వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## సంపాదకీయం

# కార్యదీక్షతకు నిలువుటద్దం

ఆయన నిజాం వ్యతిరేక పోరాటయోధులలో ప్రముఖుడు. స్వార్థం అనే పదాన్ని దగ్గరకు రానీయకుండా, రాజకీయ పదవులకు ఏనాడూ పాకులాడకుండా, కేవలం ప్రజలకు, విలువల కొరకు ఎంతటి వారినైనా, ఎదిరించి ధైర్యంగా నిర్మొహమాటంగా నిలబడటం ఆయనకే చెల్లింది. సంస్థానాలలో స్వాతంత్ర్య యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడాన్ని అవమానంగా భావించి, పోరాడి సంస్థానాల లోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభింప చేసిన ఘనత ఆయనదే. హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించిన కృషీవలుడు ఆయన. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని కోర్టు తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకు లందరిని ఒక తాటిపైకి తెచ్చి, ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించిన గొప్పతనం ఆయనదే. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు అకాడమి లాగ హింది అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షులయ్యారు. ఆయనే పోరాట పటిమకు, కార్యదీక్షతకు నిలువుటద్దంగా నిలిచిన యోధుడు కాటం లక్ష్మీ నారాయణ. కాటం లక్ష్మీనారాయణ (సెప్టెంబరు 19, 1924 – ఫిబ్రవరి 25, 2010) రంగారెడ్డి జిల్లా శంషాబాదులో, లక్ష్మయ్య, సత్తెమ్మ దంపతులకు 1924 వ సంవత్సరంలో సెప్టెంబరు 19 న జన్మించారు. అయన తాత కాటం నారాయణ స్థానిక జమీందారుల అకృత్యాలను ఎదిరించిన ధైర్యవంతులు. తాత పేరుతో పాటు ధైర్య సాహసాలు కూడా పుణికి తెచ్చు కున్నారు. 1942 అక్టోబరు 12 న బూర్గుల రామకృష్ణారావు చాదర్ ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండులో సత్యాగ్రహం చేయడానికి సన్నాహాలు చేసిన సందర్భంలో నైజాము పోలీసులు బూర్గుల రామకృష్ణారావును, లక్ష్మీ నారాయణను అరెస్ట్ చేశారు. అప్పటికి నారాయణ వయస్సు పంతొమ్మిది. అప్పటి నుండి లక్ష్మినారాయణ బూర్గుల రామకృష్ణారావుని గురువుగా బావించారు. పోలీసులు లక్ష్మినారాయణను ఏడు నెలల పాటు చెంచల్ గూడ జైల్లో వుంచారు. తర్వాత లక్ష్మినారాయణ న్యాయవిద్య పూర్తిచేసి బూర్గులవారి వద్దనే జూనియర్ లాయర్‌గా చేరారు. బూర్గులతో పాటు అన్ని కార్య కలాపలాలలో క్రియా శీలక పాత్ర పోషించారు. ఆనాటి సామాజికి సమస్యలలో కూడా పాలు పంచుకున్నారు. నిజాం ప్రభుత్య ఆజ్ఞలను దిక్కరించి హింది పాఠశాలను స్థాపించారు. ఖాది వ్యాప్తి, దళిత జనోద్దరణ వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఆచార్య రంగా ప్రేరణతో 1945లో లక్ష్మినారాయణ హైదరాబాదు యువ జన కాంగ్రేసు స్థాపించి తాను ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. లక్ష్మి నారాయణ ఏదో ఒక ఉద్యమంలో పాల్గొనడం, అరెస్ట్ కావడం, తిరిగి రావడం, మళ్లి జైలుకెళ్లడం నిత్య కృత్యంగా మారింది. నిజాం పాలన అంతమై, నూతన రాష్ట్రం ఏర్పాటు అయ్యాక, ఆర్థిక, సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో రాష్ట్ర పునర్ నిర్మాణానికి 1949 డిసెంబరులో "జనత" పేరుతో ఒక పత్రికను ప్రారంబించారు. గతంలో రజాకార్ల చేతిలో హతుడైన షోయబుల్లా ఖాన్తో కలిసి పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం ఇప్పు డితనికి బాగా ఉపక రించింది. అంతే గాక రైతుల సమస్యల పరిష్కారానికి 1952లో రాష్ట్ర కర్షక సంఘాన్ని స్థాపించారు."తెలుగు భూమి" అనే మరొక పత్రికను 1969లో ప్రారంబించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగు అకాడమి లాగ హింది అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షులయ్యారు. 1968లో హైకోర్టు వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకులందరిని ఒక తాటిపైకి తెచ్చి ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించారు. ఆ సందర్భంలో ఒక మహా సభ ఏర్పాటు చేయించారు. దానికి లక్షలాది మంది రాగా నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంది కూడా రావడం విశేషం.లక్ష్మి నారాయణ సాధించిన ఘన విజయాలలో ఇది ఒకటి. స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొన్న యోధులకు పెన్షన్ ఒక వరం లాంటిది అని నమ్మేవారు లక్ష్మి నారాయణ. స్వతంత్ర భారత్ లో ఈ అవకాశాన్ని అందరు వినియోగించు కుంటున్నా.... నిజాం పాలిత ప్రాంతాల యోధులకు ఆ అవకాశం రాలేదు. దీనిపై లక్ష్మి నారాయణ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. కేంద్రం అంగీకరించక పోవడంతో లక్ష్మి నారాయణ " తెలంగాణ సమర యోధుని సత్యాగ్రహం" అని రాసిన ఒక అట్టను మెడలో వేసుకుని ప్రధాని ఇంటి ముందు నిరాహార దీక్ష చేసారు.ఢిల్లీ పత్రికలు ప్రముఖంగా ఈ అంశాన్ని ప్రచురించాయి. దాంతొ ఇందిరా గాంధి లక్ష్మి నారాయణను పిలిపించి కారణం అడగగా..... " సంస్థానాలలో స్వాతంత్ర్య యోధులను మీరు గుర్తించక పోవడాన్ని మేము అవమానంగా భావిస్తున్నాము. బ్రిటిష్ ఆంధ్ర స్వాతంత్ర్య యోధులు ఒక బ్రిటిష్ వారితోనె పోరాడారు. కాని సంస్థాన లోని యోధులు అటు సంస్థానాధీశుల తోను, ఇటు బ్రిటిష్ వారితోను పోరాడారు. 15 ఆగస్టు మాకు స్వాతంత్ర్య దినం కాదా? హైదరాబాదు విముక్తి జరిగిన సెప్టెంబరు 17 ను స్వాతంత్ర్య దినంగా జరుపుకో మంటారా? ఒక్క హైదరాబాదు సంస్థాన ప్రజలే కాదు పలు సంస్థానాల ప్రజలు భారతీయులు కారా? అవునా? కాదా? ముందు ఇది తేల్చండి? " అని సూటిగా, ధైర్యంగా ఇందిరా గాంధిని ప్రశ్నించి యోధుడు లక్ష్మి నారాయణ. దాంతో సంస్థానాల లోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభించింది. ఈ యోధుడు సాధించిన అతి పెద్ద ఘన కార్యం. నేటికీ ప్రామాణిక గ్రంథంగా ఉన్న 844 పేజీల హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించారు... దాన్ని అప్పటి భారత రాష్ట్ర పతి జైల్ సింగ్ చేత ఆవిష్కరింప జేసారు. పి.వి.నరసింహ రావు, టి. అంజయ్య, కాసు బ్రంహానంద రెడ్డి, భవనం వెంకట్రామ రెడ్డి, నలుగురు ముఖ్య మంత్రులతో ఒక పెద్ద సభను నిర్వహించారు. అయన నిర్వహించిన సభలకు ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు, పీఠాధిపతులు, స్వాతంత్ర సమర యోధులు, దలైలామ వంటి వారు కూడా పాల్గొనే వారు. ఆ మహా యోధుడు 2010 వ సంవత్సరం ఫిబ్రవరి 25 నాడు ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

## స్థానిక సమస్యల పరిష్కారమే

# పంచాయితీ రాజ్ లక్ష్యం



భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయ తీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థలవ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగు ణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యా లు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించా రు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వంతరాయ్ మెహతా (1900 ఫిబ్రవరి 19 – 1965 సెప్టెంబరు 19) స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త, పంచాయితీ రాజ్ నూతన వ్యవస్థ మార్గదర్శకుడు. ఆయన బర్డోలి సత్యాగ్రహ భాగస్వామి. గుజరాత్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. స్వయం పాలన కోసం ప్రజల పోరాటం ఆయన జీవితా శయం. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంబంధంగా... "బల్వంతరాయ్ మెహతా కమిటీ" సిఫార్సులు దేశంలో అమలు పరచబడి, ప్రాచుర్యం పొందిన పంచాయితీ రాజ్ అనే విప్లవాత్మక కార్యక్రమంతో మెహతా గుర్తింపు పొందాడు. స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు. 1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీ క్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 – అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి. 1) జిల్లా స్థాయిలో – జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో – పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.

# మనసు కవి ఆత్రేయ

1921 మే 7 న శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేట మండలంలో గల మంగళంపాడు గ్రామంలో ఆత్రేయ జన్మించారు. తండ్రి కృష్ణమాచార్యులు. తల్లి సీతమ్మ. చిన్నప్పటినుండి నాటకంలోని పద్యాలను రాగయుక్తంగా చదివేవారు. సమాజంలో మధ్య తరగతి కుటుంబ సమస్యలను తీసుకుని మనోహరమైన నాటకాలుగా మలిచారు. 'ప్రవర్తన', 'ఎన్.జి.వో' నాటకాలు ఆంధ్ర నాటక కళా పరిషత్ అవార్డుల ను గెలుచు కున్నాయి. విశేషంగా రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రదర్శనలు జరిగాయి. అలాగే 'కప్పలు' బాగా ప్రాచుర్యం పొందిన నాటకం. రాయలసీమ క్షామ పరిస్థితుల ను వివరించే 'మాయ' నాటకం, స్వాతంత్ర్యానంతరం దేశంలో చెలరేగిన హిందూ ముస్లిం హింసాకండను 'ఈనాడు' అనే మూడంకాల నాటకం, విశ్వశాంతిని కాంక్షించే 'విశ్వశాంతి' నాటకాన్ని రచించారు. విశ్వశాంతి నాటకానికి కూడా రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది. 'సామ్రాట్ అశోక', 'గౌతమ బుద్ధ', 'భయం' నాటకాలు కూడా వ్రాసారు. ఆత్రేయ పలు చలన చిత్రాలకు సంభాషణలు, పాటలు రాశారు. ఆయన పాటలలో ఎక్కువగా మనసుకు సంబంధించిన ప్రస్తావన ఉండటం వలన అతను మనసు కవి, మన సుకవి అయ్యారు. దీక్ష (1950) చిత్రానికి తొలిసారి గీత రచన, అదే సంవత్సరంలో విడుదలైన సంసారం చిత్రానికి తొలిసారి కథా రచన చేసారు. వాగ్ధానం (1961) చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం కూడా చేసాడు. చిన్ని చిన్ని పదాలతో స్పష్టమైన భావాన్ని పలికించడంలో ఆత్రేయ ఘనాపాఠి. తెలుగు పాటను ఆస్వాదించే అందరి మనసులను దోచుకున్న ఈ మనసు కవి 1989, సెప్టెంబర్ 13 న ఈ లోకాన్ని వదిలిపోయారు. ఆత్రేయ తాత్విక ధోరణితో రాసిన సంభాషణలు జీవిత తత్వాన్ని గుట్టు విప్పుతాయి. జీవితాన్ని కాచి వడబోసిన నగ్నసత్యాలు. ప్రతి వ్యక్తి జీవితానికి మార్గ దర్శకాలు. "వెలుగు నీడలు" చిత్రంలో ఇటువంటి ఓ అద్భుత సంభాషణ తనదైన శైలిలో రాసి ఓ సన్నివేశానికి ఆత్రేయ జీవం పోసారు. సెంటిమెంటల్ అనే పదానికి భావగర్భితమైన, కరుణ రసముగల, శృంగార భావములుగల అర్థాలున్నాయి. సినిమా పరిభాషలో సెంటిమెంటల్ డైలాగ్స్ అంటే పరస్పర ప్రేమాను రాగాలను, ఆత్మీయానుబంధాలతో, కరుణరస భరితంగా ఒకరికొకరు సంభాషించు కోవడం. సెంటిమెంటల్ డైలాగ్స్ రాయడంలో ఆత్రేయది అందెవేసిన చెయ్యి. ఆత్రేయకు లేడీస్ సెంటిమెంట్లు లేకపోయినా లేడీస్ సెంటిమెంట్ డైలాగ్స్ బాగా రాస్తారని చెప్పుకుంటారు. ఆత్రేయ గొప్ప వేదాంతి. ప్రతి విషయాన్ని వాస్తవిక దృష్టితో ఆలోచించి సంభాషణలను సమకూర్చాడు. "వేదాంతం, వైరాగ్యం ఒంటపడితే చాలా ప్రమాదం. వాటి జోలికిపోకుండా ఉంటే చాలా మంచిది. అవి మనిషిలోని కార్య దీక్షను, గట్టి విశ్వాసాలను దెబ్బతీస్తాయి" అని ఆత్రేయ అనే



వారు. శృంగార రసం శృతి మించితే అశ్లీలం అవుతుంది. ఇటువంటి కొన్ని సన్నివేశాలకు రచయిత పచ్చిగా రాయక తప్పదు. నేను రాయను అని మడికట్టుకు కూర్చుంటే సినీ రచయితగా చిత్ర పరిశ్రమలో ఏ రచయితా నిలబడ లేడు. ఈ కారణమే ఆత్రేయను బూత్రేయ అని కూడా పేరు మూట గట్టుకునేలా చేసింది. 'దీక్ష' (1950) చిత్రానికి తొలిసారి అతను పాటలు రాశారు. "పోరా బాబు పో.." అంటూ సాగే పాట ప్రేక్షకులను, సినీ మేకర్స్‌ని బాగా ఆకట్టుకోవడం ఆత్రేయ పాటల్లోని మాధుర్యం ఏంటో సినిమా పరిశ్రమకు తెలిసింది. అదే ఏడాదిలో విడుదలైన 'సంసారం' చిత్రానికి తొలిసారి కథా రచన కూడా చేశారు. దీంతో దర్శక, నిర్మాతలంతా ఆత్రేయతో పాటలు రాయించేందుకు క్యూ కట్టారు. 'అర్థాంగి' చిత్రంలో 'రాక రాక వచ్చావు చందమామా..', 'తోడి కోడళ్ళు' చిత్రంలో 'కారులో షికారుకెళ్లి...', 'శ్రీ వెంకటేశ్వర మహాత్యం'లో 'శేషశైలవాసా శ్రీ వెంకటేషా...', 'మంచి మనసులు'ల్లో 'శిలలపై శిల్పాలు చెక్కినారు...', 'మూగ మనసులు' చిత్రంలో 'ముద్దబంతి పువ్వులో...' 'డాక్టర్ చక్రవర్తి'లో 'నీవులేక వీణ ...', 'అంతస్తులు'లో 'తెల్ల చీర కట్టుకున్నది ఎవరి కోసము...', 'ప్రేమ్‌నగర్'లో 'నేను పుట్టాను ఈ లోకం మెచ్చింది. నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది. నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది...', 'మరోచరిత్ర'లో 'ఏ తీగ పువ్వునో ఏ కొమ్మ తేటినో...', 'ఇంద్ర ధనస్సు'లో 'నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి...', 'అంతులేని కథ'లో 'కళ్ళల్లో ఉన్నదేదో కన్నులకు తెలుసు...', 'మరో చరిత్ర'లో 'విధి చేయు వింతలన్నీ...', 'ఇది కథ కాదు'లో 'సరిగమలు గలగలలు...', 'స్వాతిముత్యం'లో 'చిన్నారి పొన్నారి కిట్టయ్య...' తోపాటు 'తేనే మనసులు', 'ప్రైవేట్ మాస్టర్', 'బ్రహ్మచారి', 'మట్టిలో మాణిక్యం', 'బడి పంతులు', 'పాపం పసివాడు', 'భక్త తుకారం', 'బాబు', 'జ్యోతి', 'అందమైన అనుబంధం', 'గుప్పెడు మనసు', 'ఆకలి రాజ్యం', 'అభిలాష', 'కోకిలమ్మ', 'అభినందన', 'ప్రేమ' వంటి చిత్రాల్లో 400లకుపైగా పాటలు రాసి తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు. పాటలన్ని భావోద్వేగాల సమాహారంగా ఉండటంతో ఆత్రేయను 'మనసు కవి'గా ప్రేక్షకులు, అభిమానులు అభివర్ణించారు. ఎంతటి బరువైన భావాలనైనా అర్థవంతమైన తేలికైన పదాలతో పలికించడంతో ఆత్రేయ దిట్ట. మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చవిచూశారు. పాటల్లో తన అనుభవాలను పొదిగి, గుండె బరువును దించుకునే వారని ఆయన సన్నిహితులు పలు సందర్భాల్లో చెప్పారు. రాయక నిర్మాతలనూ రాసి ప్రేక్షకులనూ ఏడిపిస్తాడని ఆయన పై ఓ ఛలోక్తి. కానీ ఆత్రేయ... రాస్తూ నేనెంత ఏడుస్థానో ఎందరికి తెలుసు అనేవారు. తెలుగు సినిమా పాటలను మామూలు వాడుక మాటలతోనే రాయగలిగిన ప్రతిభా శాలి ఆత్రేయ. ఉదాహరణకు, తేనె మనసులు సినిమాలో ఈ రెండు పాటలు "ఏవమ్మా నిన్నేనమ్మా ఏలా ఉన్నావు," "నీ ఎదుట నేను వారెదుట నీవు, మా ఎదుట ఓ మామా ఎప్పుడుంటావు." అలాగే ప్రేమనగర్ సినిమాలో "నేను పుట్టాను ఈలోకం మెచ్చింది,, నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది, నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది." పాట,, "తేట తేట తెలుగులా తెల్లవారి వెలుగులా" పాట. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ చిట్టా అనంతమే అవుతుంది. మరోచరిత్ర సినిమాకి రాసిన పాటలు/ ఏ తీగ పువ్వునో...ఏ కొమ్మ తేటినో.../ పదహారేళ్లకు...నీలో నాలో/ బలే బలే మగాడివోయ్ ...నీ అన నీ దానినోయ్...అనే పాటలు ఇప్పటికి శ్రోతలని అలరిస్తూనే ఉన్నాయి. కృష్ణ, శారదలు నటించిన "ఇంద్రధనుస్సు" సినిమాలోని పాట "నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి" అనే పాట ఆత్రేయకు అత్యంత ఇష్టమైన పాటగా చెబుతారు. అతన్ను ఒకసారి ఏదో సందర్భంలో ఈ పాట నా జీవితానికి సంబంధించిన పాట అని చెప్పారు. మనసును గూర్చి ఆత్రేయ రాసినన్ని పాటలు వేరొకరు రాసి ఉండలేదు. అందుకనే ఆయనను మనసు కవి అనేవారు. ఆత్రేయ పాటల రచయిత మాత్రమే కాకుండా, అనేక సినిమాలకు మాటల రచయితగా కూడా ఉన్నారు. ముఖ్యంగా ప్రేమనగర్ సినిమా విజయంలో ఆత్రేయ రాసిన పాటలు, మాటలు ముఖ్యభూమిక వహించిందంటే అతిశయోక్తి కాదు.

# లాభాలు ప్రకటించి 35 శాతం వాటా త్వరగా చెల్లించాలి

స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్ల పై సర్క్యులర్ లు జారీ చేయాలి.

యాజమాన్య కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 19 న జరిగే ధర్నా ను జయప్రదం చేయండి.

జిడికె వన్ ఇంక్లైన్, లెవెన్ ఇంక్లైన్ లలో జరిగిన గేట్ మీటింగ్ లలో కార్మికుల కు విజ్ఞప్తి చేసిన ఏఐటియుసి నాయకులు.



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి లో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి 35 శాతం వాటా త్వరగా చెల్లించాలని, స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన డిమాండ్ల పై సర్క్యులర్ లు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 19 న సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ఏఐటియుసి ఆద్వర్యంలో ధర్నాలు నిర్వహించి యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి పిలుపు నిచ్చిందని, కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద జరిగె ధర్నా ను జయప్రదం చేయాలని ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 5 గంటల షిఫ్ట్ లో జిడికె 11వ ఇంక్లైన్, ఉదయం 7 గంటలకు జిడికె వన్ ఇంక్లైన్ లో, ఉదయం 10 గంటలకు ఏరియా వర్క్ షాప్ లో జరిగిన గేట్ మీటింగ్ లలో వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని వారు ఆరోపించారు. 2024-25 సంవత్సరం లో కంపెనీ కి వచ్చిన లాభాలను ప్రకటించకుండా కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు. అదేవిధంగా సింగరేణి లో గుర్తింపు సంఘం తో మూడు సార్లు జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్ల పై సర్క్యులర్ లు ఆరు నెలలు గడిచినా ఇంత వరకు జారీ చేయలేదని వారు పేర్కొన్నారు. యాజమాన్యం సెప్టెంబర్ 12 న హైదరాబాద్ లో స్ట్రక్చర్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ ని కార్మికుల సమస్యలపై చర్చించకుండా కాలయాపన చేయడం వల్లనే స్ట్రక్చర్ సమావేశం బహిష్కరించడం జరిగిందని వారు పేర్కొన్నారు. దీని పై కొన్ని కార్మిక సంఘాలు అవగాహన లేకుండా విరుద్ద మైన ప్రకటనలు చేస్తూ ఏఐటియుసి ని విమర్శించడమే పని గా పెట్టుకొని కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఎవరేమనుకున్నా ఏఐటియుసి కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తుందని, సంస్థ పరిరక్షణ కోసం కృషి చేస్తుందని వారు అన్నారు. కంపెనీ కి వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి 35 శాతం లాభాల్లో వాటా ఇవ్వాలని, అంగీకరించిన డిమాండ్ల పై సర్క్యులర్ లు జారీ చేయాలని తదితర సమస్యలపై సెప్టెంబర్ 19 న ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద జరిగె ధర్నా లో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, ఎం . చక్రపాణి, ఉప్పులేటి తిరుపతి, సిర్ర మల్లికార్జున్, నాయిని శంకర్, బలుసు రవి,గొడిశల నరేశ్, చెప్యాల భాస్కర్, కలవేణి రాజేష్, నేరెళ్ళ తిరుపతి, కొప్పుల లింగయ్య, పొన్నం రంజిత్, చంద్ర మోహన్, బి శ్రీరాములు, నక్క రాజాలు, ఊరడి అంజయ్య, ఏఐటియుసి ఆర్జీ వన్ సోషల్ మీడియా ఇంచార్జీ చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి జిల్లా జడ్జి రజని






**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ఉపాధ్యాయులు చట్టాలపై అవగాహన కలిగి ఉండి విద్యార్థులకు చట్టాలను తెలియజేయాలి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. గురువారం వనపర్తి జిల్ల కేంద్రంలో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనంలో ఉపాధ్యాయులకు ప్రజ్వల సంస్థ ద్వారా చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది.
ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని ఉపాధ్యాయులకు పోక్సో చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్, పోష్ యాక్ట్ మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి తెలియజేశారు. అదేవిధంగా ఉచిత న్యాయ సేవలు మరియు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, ప్రజ్వల కోఆర్డినేటర్ అంబర్ సింగ్, ప్రజ్వల ఇంచార్జ్ కృష్ణవేణి, రిసోర్స్ పర్సన్ శ్రీలత, ఏ.ఎం.ఓలు, మహానంది, ప్రతాపరెడ్డిలు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లలను పంపిణి చేయాలని మంత్రి కి వినతి

– మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి



**అగ్నిధార న్యూస్ మంథని :** తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల కోసం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ ఆలస్యం అవుతున్నందున మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని త్వరగా చేప పిల్లల పంపిణీ జరిగేలా చూడాలని లేనిపక్షంలో నగదు బదిలీ చేపించాలని అలాగే మత్స్యకారులకు నూతన పథకాలు పెట్టి ఆర్థికంగా ప్రోత్సహించాలని గురువారం రోజు హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో కలిసి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి పెద్దపల్లి జిల్లా మత్స్యపారిశ్రామిక సహకర సంఘం డైరెక్టర్, మంథని మత్స్యపారిశ్రామిక సహకర సంఘం అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్ వినతి పత్రం అందజేశారు.

# మంథనిలో సీబీఐ విచారణ

– అడ్వకేట్ దంపతుల హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన బృందం

– వామన్ రావు తండ్రి నుంచి వివరాల సేకరణ



**అగ్నిధార న్యూస్ మంథని :** అడ్వకేట్ గట్టు వామన్ రావు దంపతుల జంట హత్య దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించిన విషయం అందరికీ తెలిసిందే.అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో సీబీఐ విచారణ ప్రారంభమైంది.గురువారం పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు విచారణ చేపట్టారు. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసులో ఏడుగురు నిందితులు బెయిల్‌పై ఉన్నారు. వామన్‌రావు దంపతుల హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందని తండ్రి కిషన్‌రావు ఆరోపణల నేపథ్యం లో సీబీఐ అధికారులు విచారణ ప్రారంభించారు. అనంతరం మంథని కోర్టు ప్రాంగణంలో వామన్ రావు తండ్రి కిషన్ రావు, వామన్ రావు తమ్ముడు చంద్రశేఖర్ నుంచి వివరాలను సీబీఐ అధికారులు సేకరించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని సీబీఐ బృందం పరిశీలించింది. మంథనికి సీబీఐ ఎంట్రీ ఇవ్వడంతో ఏం జరుగుతుందోనని రాష్టం, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

## పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మేఘారెడ్డి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంపై అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోవాలని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి కేటీఆర్‌ను సవాల్ చేశారు.వనపర్తి క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఇప్పటివరకు 12 విడతల్లో రూ.60 కోట్లకు పైగా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులు 10 వేల మందికి పైగా లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు.రైతులకు 22 నెలల్లో రూ.253 కోట్లు రుణమాఫీ చేశామని, విద్యారంగం, రోడ్లు, డ్రైన్ల అభివృద్ధికి 100 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ గత పాలనలో కేవలం పేపర్లపైనే పనులు చూపించిందని విమర్శించారు. ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌ను నమ్మవద్దని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ప్రమాద బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి

108 అంబులెన్స్ ల ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/ గండిడ్:**మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం జీవీకే ఈఎంఆర్ఐ గండీడ్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీ లో అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు మరియు వాటి పనితీరు మందులు మరియు రికార్డులను పరిశీలించడం జరిగింది ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబులెన్స్ లో ఉండేటట్లు సరిచూసుకోవాలని ఆయన పేర్కొన్నారు కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆయన పేర్కొన్నారు అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు లిఅంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ జానమ్మ పైలట్ అక్బర్ పాల్గొన్నారు.

## చేపల పులుసు సంచార విక్రయ వాహనాన్ని' ప్రారంభం చేసిన ఎమ్మెల్యే



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** పాలకుర్తి మండలం బసంత్ నగర్ గ్రామంలోని వర్కర్స్ క్లబ్ ప్రాంగణంలో "సహకార ఇందిర మహిళ శక్తి మహిళ భరోసా సమాఖ్య" ఆధ్వర్యంలో చేపల విక్రయానికి వినూత్నమైన సంచార వాహనాన్ని గౌరవ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ప్రారంభించారు.ఈ సంచార విక్రయ వాహనం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నేరుగా వారి ఇంటి వద్దకే శుభ్రంగా తరిగిన చేపలు మరియు ప్రసిద్ధమైన చేపల పులుసును సరసమైన ధరకు అందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటుగా ఉండేలా, గ్రామీణ అభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ వాహనం ప్రారంభంతో పాటు మహిళా శక్తి సమాఖ్య సభ్యులకూ శిక్షణ, ఆర్థిక వనరులు, మార్కెటింగ్ మద్దతు లభిస్తున్నాయి. ఇది ఒక వైపున మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ "ప్రతి గ్రామంలో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించు కొని, కుటుంబానికి ఆదాయం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ చేపల విక్రయ వాహనం ఒక మంచి ప్రారంభం. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇటువంటి మోడల్ ను విస్తరిస్తాం," అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ పీ ఆపరేటర్లకు పదోన్నతులు

**సింగరేణి వ్యాప్తంగా 150 మందికి లబ్ది**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న అర్హత గల ఈపీ ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి కి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి కి త్వరలో పదోన్నతులు లభించనున్నాయి.గురువారం యాజమాన్యం పదోన్నతులు కల్పిస్తున్నట్లు జీవో జారీ చేసింది.దీంతో సింగరేణి వ్యాప్తంగా సుమారు150 మంది ఆపరేటర్లు లబ్ధి పొందనున్నారు.ఈ ఎక్స్ కవేషన్ కేటగిరీ–డి లో 2 సంవత్సరాలు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి ప్రమోషన్,ఎక్స్ కవేషన్ కేటగిరీ–సిలో 3సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి కి పదోన్నతులను ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. ఖాళీలతో సంబంధం లేకుండా ఈ ప్రమోషన్లు ఈ ఒక్కసారి మాత్రమే కల్పించాలని నిర్ణయించింది.ఈ మేరకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు విడుదల చేశారు.ఇటీవల జరిగిన 38వ సీఎండీ స్థాయి మరియు 50వ డైరెక్టర్ (పా) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఇచ్చిన ప్రతిపాదనపై సుదీర్ఘంగా చర్చించి సానుకూల నిర్ణయం తీసుకున్నారు.గతంలో ఈపీ ఆపరేటర్లు ఎక్స్ కవేషన్ కేటగిరీ–డి లో 2 సంవత్సరాలు పనిచేసిన తర్వాత ప్రాక్టికల్ పరీక్ష అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ డి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి కి ఖాళీలను బట్టి ప్రమోషన్ లను కల్పిస్తుండేవారు.ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి లో 3 సంవత్సరాలు పనిచేసి ప్రాక్టికల్ పరీక్ష,అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించినట్లయితే వారికి ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి నుండి ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి కు ఖాళీలు ఏర్పడినప్పుడు పదోన్నతులను కల్పించేవారు.ఈ అంశంపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీ ఈ అంశంపై చర్చించి ఒక నివేదికను సమర్పించింది.ఈ నివేదిక పరిశీలించిన అనంతరం సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఖాళీలతో సంబంధం లేకుండా కంపెనీ నియమ,నిబంధనలను అనుసరించి ప్రమోషన్లు ఇవ్వటానికి అంగీకరించారు.దీని ప్రకారం 2025 మార్చి లేదా సెప్టెంబర్ 2025 నాటికి ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–డిలో 2 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లు అందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి ప్రమోషన్ ఇవ్వనున్నారు.ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–సి లో 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఈపీ ఆపరేటర్లందరికీ ఈపీ ఆపరేటర్ ఎక్స్ కవేషన్ కేటగిరీ–బి గా పదోన్నతి కల్పించనున్నారు.వీరు ప్రాక్టికల్ పరీక్ష,అసెస్మెంట్ నివేదికలో అర్హత సాధించవలసి ఉంటుందని,ఈ నిర్ణయం వల్ల సింగరేణి మొత్తం మీద సుమారు 150 మంది ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్లు లభించనున్నాయి.

## పోషణ మాసం కార్యక్రమాలు



**అగ్నిధారన్యూస్ మహమ్మదాబాద్/ గండీడ్:** అశిరెడ్డిపల్లీ అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యమం లో జిల్లా శిశు సంక్షేమ అధికారి జరీనా బేగం మాట్లాడుతూ నూనె చెక్కర ఉప్పు వాడకం తగ్గించేలా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు జంక్ ఫుడ్ వల్ల ఊబకాయం వస్తుందని ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిజేశారు గ్రామం లో ఉన్న అంగన్వాడీ సేవలు వినియోగించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం లో అందించే పౌష్టికాహారం అందరూ తీసుకోవాలని సూచించారు సరైన ఆహారం తీసుకుంటే మంచి ఆరోగ్య సాధ్యమని తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రం లో జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాల వల్ల పిల్లలు మంచి అలవాట్లు నేర్చుకుంటారు పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రం పునాది వంటిదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రుద్రారం జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, సిడిపిఓ రాధిక, సెక్టర్ సూపర్వైజర్ మల్లమ్మ, ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు గండీడ్ మండల్ సర్వసభ సమావేశం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండీడ్:** జడ్పీహెచ్ఎస్ బాలుర మహమ్మాదాబాద్ నందు .పి ఆర్ టి యు. గండీడ్ మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు అయినా శ్యాంబాబు, భూపతి సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై సంఘమ్ యొక్క సభ్యత్వలని పెంచి, ఉపాధ్యాయుల సమస్యలను తెలుసు కొని, పరిష్కరించాలని కోరడం జరిగింది. అదేవిదంగా హర్షవర్ధన్ రెడ్డి సంఘపక్షాన చేస్తున్న నిస్వార్థ సేవను, పట్టుదలను,కృషిని ఉపాధ్యాయులకు తెలియజేయాల్సిందిగా కోరడం జరిగింది అదేవిధంగా గండీడ్ మహమ్మదాబాద్ మండలాల నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గండీడ్, మండలాల అధ్యక్షులు కార్యదర్శులు మహిపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, జయ సూర్యనారాయణ, అన్నపూర్ణ, రాంగోపాల్ ఏం, ప్రభు బాలయ్య, తూక్యా నాయక్,రామ్ చందర్ రాథోడ్, విశాల్ శ్రీనివాస్, కృష్ణ రెడ్డి పాల్గొనడం జరిగింది

## గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న వర్కర్స్ నీ ఆదుకోవాలి

### వారి దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో రెసిడెన్షియల్ పాఠశాలలో దినసరి వర్కర్ లకు కు ప్రభుత్వం 10 నెలల నుండి జీతాలు పెండింగ్ పెట్టడం ద్వారా తమ కుటుంబాలు రోడ్డున పడడం జరిగింది. సమస్యల పైన పట్టణ కేంద్రంలో 7 రోజుల నుంచి కడ్తాల్ తలకొండపల్లి మాడుగుల ఆమనగల్ వెల్దండ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్ లు నిరవధిక సమ్మెకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ విదవిధ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్స్ కు జీతాలు లేక చాలా ఇబ్బంది గురవుతున్నారు అని ఇంటి నుంచి ఉదయం 6 గంటలకు హాస్టల్ కి వెళ్తే మళ్లీ రాత్రి 8 గంటల వరకు పని చేయించు కుంటున్న ప్రభుత్వం గుర్తించి వెంటనే వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో వర్కర్స్ తో కలిసి పెద్ద ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్లు శ్రీశైలం సత్యం, కాటన్ మిల్లు అధ్యక్షులు సూర్య ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీనరసింహారెడ్డి పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు,మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య మనోహర్ రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, పోలే అశోక్, శ్రీనివాస్ గౌడ్, భగత్ సింగ్, గోపాల్, బన్ని, శ్రీధర్, విష్ణు, రామకృష్ణ, సత్యం, కార్మికులు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** గ్రామపంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ధర్నాలో గ్రామపంచాయతీ యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షులు శంకర్ ,ఉరుకొండ మండల అధ్యక్షులుపరశురాములు,చారగొండ మండల అధ్యక్షులు గెలువయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. బాలస్వామి పాల్గొని మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలల నుండి ఐదు నెలల వరకు వేతనాలు చెల్లించకపోవడం వల్ల అప్పులు చేసి తినాల్సి వస్తున్నదని ఇచ్చే కొద్దిపాటి జీతం నెల నెల రానందున బోనాలు వినాయక చవితి దసరా ఉత్సవాలు వరుసగా పండుగలు వస్తున్నప్పటికీ పని భారం పెరిగింది తప్ప కడుపునిండా తిండి తినలేని పరిస్థితి నెలకొన్నదని ప్రైవేటు వ్యక్తుల ద్వారా వడ్డీలకు అప్పులు తెచ్చి కుటుంబాలు పోషించుకోవాల్సి వస్తున్నదని అన్నారు.ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే చెల్లించి జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని అదేవిధంగా పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు, ఇన్సూరెన్స్ ,ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. పండుగల సందర్భంగా పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తే 20 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. మరణించిన కార్మికులకు దహన సంస్కారాల కోసం పదివేలు కాకుండా 20,000 ఇవ్వాలని కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణమ్మ, హుస్సేన్ ,లక్ష్మమ్మ, శాంతమ్మ, అలివేలు ,ఆంజనేయులు, కృష్ణయ్య జంగయ్య, మల్లయ్య ,పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ షానవాజ్ కూతురు వివాహా వేడుకలు కెసిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని వరుడుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం ఎడ్మ సత్యం, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి,పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య, ఆమనగల్ బీఆర్ఎస్ అధ్యక్షులు పత్య నాయక్, మాజీ సర్పంచులు వెంకటేశ్వరరావు,భగత్ సింగ్, రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు


## దుర్గమాత బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత

**ఆర్యవైశ్య సంఘం నాయకులు జూలూరి రమేష్ బాబు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో నిర్వహించే శ్రీ కనకదుర్గ మాత బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఆర్య వైశ్య సంఘం నాయకులు జూలరి రమేష్ బాబు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాపిశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రిబులర్ బాధితులకు నష్టపరిహారం పెంచాలని ముఖ్యమంత్రి నీ కలిసిన ఎమ్మెల్యే



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాదులోని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో ఎమ్మెల్యేలు కసి రెడ్డి నారాయణ రెడ్డి వంశీకృష్ణ కలిసి కల్వకుర్తి మరియు అచ్చంపేట నియోజకవర్గాలను త్రిపులార్ లో కలిపే రోడ్ల వైడెనింగ్లకు వినతి పత్రం అందజేసారు. అనంతరం ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆమనగల్, మాడ్గుల మరియు తలకొండపల్లి మండలాల వివిధ గ్రామాలు త్రిబుల్ ఆర్ రీజనల్ రింగ్ రోడ్డులో భాగంగా భూములు కోల్పోతున్న భాధితులు మరియు రైతుల నుండి ఇటీవల వచ్చిన వినతులు మరియు నిరసనల గురించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి భూబాధితులకు ప్రస్తుత కాలానికి తగిన పరిహారాలను అందించాలని కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగిందని ఆయన అన్నారు. బాధితులకు నష్టం కలగకుండా చేసుకుంటామని హామీ ఇచ్చారు.

# రామగుండం నియోజకవర్గం అభివృద్ధి చేయడమే లక్ష్యం

**రామగుండం ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్**

**25 లక్షలతో హైమస్ట్ లైట్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్లే**

**10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఎం లేదు**

**రోజుకు18 గంటలు ప్రజల కోసం పనిచేస్తున్నాం**



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. గురువారం రామగుండము నియోజకవర్గం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టి.యు.ఎఫ్.డి.సి. నిధుల 5ఇన్ క్లాయిన్. రమేష్ నగర్ చౌరస్తా తిలక్ నగర్ చౌరస్తా జవహర్లాల్ నెహ్రూ స్టేడియం ఏరియాలో 25 లక్షల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో ద్వారా వివిధ జంక్షన్లలో హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ "ప్రజల అవసరాలే నా కర్తవ్య దిశ. ప్రతి ప్రాంతం వెలుగులు నిండేలా, ప్రజల భద్రత కోసం ఆధునిక సదుపాయాలను సమకూర్చేందుకు నేను నిరంతరం కృషి చేస్తానన్నారు. రామగుండము లో అభివృద్ధి ఆగదు, అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుంది. నగర ప్రజలకు రాత్రివేళల్లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా, భద్రతా పరంగా సౌకర్యాలు కల్పించేందుకు ఈ హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేస్తున్నాం" అని పేర్కొన్నారు.అలాగే గతంలో ఎన్నో ఏళ్ళు విస్మరించబడిన ప్రాంతాలు, వీధులు నేడు వెలుగులు నిండుతున్నాయన్నది కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం అని తెలిపారు. కేవలం మాటలు కాదు, పనులతోనే అభివృద్ధి సాధ్యమని, ఆ పనులు రామగుండము ప్రజలకు ప్రత్యక్షంగా కనబడుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు.ప్రతి కుటుంబానికి ప్రతి వాడకు అభివృద్ధి చేరాలని కృషి చేస్తున్నామని రామగుండము నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ ఆదర్శవంతమైన అభివృద్ధి మోడల్గా నిలబడేలా కృషి చేస్తున్నామని రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రామగుండము మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గణనీయ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రజలు ఎమ్మెల్యే ని ఘనంగా స్వాగతించి అభినందించారు.

## కేటీఆర్ ను కలిసిన బీఆర్ఎస్ యువనాయకుడు బర్కం గణేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని రాగాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు  బర్కత్ గణేష్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో  బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గణేష్ ను మాజీ మంత్రి కేటీఆర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ  కార్యక్రమంలో మణికంఠ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమళ్ళ కృష్ణ**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన  సూసు గండ్ల సత్యకీర్తి రెడ్డి అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా మజురైన 26,500 వేల రూపాయల చెక్కును మార్కెట్ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లోగుద్దటి లక్ష్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, నెంటా శీను, మాడ్గుల వెంకటయ్య, కాటిక రాములు, బండి కృష్ణయ్య,తక్కలపల్లి కృష్ణయ్య, కొప్పు కృష్ణయ్య, కొప్పు బాలయ్య, వెంకటయ్య, లింగయ్య, ధన్వంతరి, హరిలాల్ నాయక్, సుధాకర్, తిరుపతి నాయక్, రమేష్,వెంకటేష్, అనిల్, ప్రవీణ్ నాయక్, శ్రీను, ప్రశాంత్, అరుణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలమ్మ గుడి నిర్మాణం కోసం ఉప్పల ట్రస్ట్ ద్వారా చేయూత

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కర్కాస్ తండాలో ముత్యాలమ్మ గుడినిర్మాణం కోసం రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ముత్యాలమ్మ గుడి నిర్మాణం కోసం తన ట్రస్టు ద్వారా స్లాబ్ కి  సిమెంట్ స్టీల్ ఇవ్వడం జరిగింది గుడి నిర్మాణానికి సహకరించిన మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, శంకర్, రాజు హనుమంత్, నరియా తది తరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం'




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** గురువారం కమాన్పూర్ మండలంలో గల రాజాపూర్, గుండారం, గొల్లపల్లి గ్రామలలో 'నాణ్యమైన విత్తనం–రైతన్నకు నేస్తం' కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్త, వ్యవసాయ అధికారులు పంట క్షేత్రాలను సందర్శించడం జరిగింది .ఇట్టి కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా విత్తన ఉత్పత్తి క్షేత్రాలకు మెలకువలు అందించి వాటి ద్వారా ఉత్పత్తి అయినటువంటి విత్తనాలను తోటి రైతులకు ఇవ్వడం ద్వారా గ్రామాలలో విత్తన స్వయం సమృద్ధి చేయడం, దానికి గాను శాస్త్రవేత్త గారు బెరుకుల ఏరివేత, ప్రస్తుతం పాటించవలసిన సస్యరక్షణ చర్యలు తెలియజేయడం జరిగింది సస్యరక్షణ చర్యలలో భాగంగా వరిలో ఆకునల్లి ఉధృతిని గమనించడం జరిగింది, ఆకు నల్లి ఆశించిన వరి పైరు గమనించినట్లయితే ఆకులపై ముదురు గోధుమ నుండి పసుపు రంగులోకి పౌడర్ చల్లిన విధంగా మచ్చలు ఏర్పడతాయి. దీని ఉధృతి అధికంగా ఉన్నప్పుడు ఆకులు పండు వారి పత్ర హరితాన్ని కోల్పోయి పైరు పసుపు నుండి ముదురు గోధుమ రంగులోకి మారుతుంది, ఇట్టి ఆకునల్లి ఆశించిన పైరును గమనించినట్లయితే ఆకులపై నల్లి పురుగులు చాలా చిన్నవిగా కదులుతూ కనిపిస్తాయి, దీని నివారణకు గాను రైతు సోదరులు  ఒబెరాన్ వంటి మందులను 1 ఒక లీటర్ నీటికి కలుపుకొని పైరుపై పిచికారి చేయాలి.అదేవిధంగా కాండం కుళ్ళు ఆశించిన లక్షణాలు గమనించడం జరిగింది. దీని నివారణ గాను హెక్సా కొనజల్ 2 ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలి ఇట్టి కార్యక్రమంలో బి సతీష్ చంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ ఏ ఆర్ ఎస్ కూనారం, జి రామకృష్ణ మండల వ్యవసాయ అధికారి కమాన్పూర్, వ్యవసాయ విస్తరణ అధికారి అనూష మరియు రైతులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం గన్ గట్ తండాకు చెందిన కొర్ర దేవి అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది గోలి శ్రీనివాసరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 19,000 రూపాయల సహాయ నిధి చెక్కును బాధితురాలి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్,నాయకులు శ్రీను నాయక్, పవన్ నాయక్, శ్రీకాంత్ నాయక్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ సహకారంతో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం అజిలాపురం గ్రామానికి చెందిన  కాలే గుండూరు యాదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధ గొని రమేష్ గౌడ్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి సాను భూతి తెలుపుతూ మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్ కొప్పు కృష్ణయ్య, కొప్పుల రవికుమార్, కాలే నరసింహ కొర్వూర్ కుమార్ కేశ మౌని శంకర్ కాలే కొండల్ నల్లపల్లి నరసింహ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21 సీనియర్ ఎమ్మార్పీఎస్ సమావేశం




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** ఈనెల 21 న ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు పెద్దపల్లి ఎస్ఎస్ పంక్షన్ హాల్లో సీనియర్ ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర నాయకులు గొర్రె రాజయ్య, తోకల మల్లేష్, దాసరి ఎల్లయ్య, మాతంగి గీత తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన ఉద్యమ ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎబిసిడి వర్గీకరణకు ఆమోదం తెలపడం, అమలుకు చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి దేవని సతీష్ మాదిగ, అల్లారం రత్నం హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో వివిధ రంగాల్లోని మాదిగ జాతి మేధావులు, సంఘాల నాయకులు, మాదిగలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## బాక్సింగ్ లో సత్తా చాటిన కమాన్పూర్ విద్యార్థినులు..



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** ( స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో గురువారం జరిగిన అమ్మాయిల బాక్సింగ్ పోటీలలో కమాన్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ చూపి పత కాలను కైవసం చేసుకున్నారు... జి బిందు ఎనిమిదవ తరగతి గోల్డ్ మెడల్.. డి అక్షయ పదవ తరగతి సిల్వర్ మెడల్. లిపి శశిరేఖ 9వ తరగతి సిల్వర్ మెడల్‌లి.. సాధించారు.. విద్యార్థినులు బాక్సింగ్ లో విశేష ప్రతిభ చూపించి పథకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి రేణుక గారిని, మండల విద్యాధికారి మరియు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఐ విజయ్ కుమార్ గారు అభినందించారు.... విద్యార్థినులను అభినందిస్తూ... రాష్ట్రస్థాయిలో త్వరలో జరిగే పోటీలలో విజయం సాధించే దిశగా కృషి చేయ వలసిందిగా  కోరారు...

## పెట్రోలియం రిజర్వుల్లోకి ఎంఇఐఎల్ ప్రవేశం





మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) కొత్తగా వ్యూహాత్మక పెట్రోలియం రిజర్వు (ఎస్‌పిఆర్)లోకి ప్రవేశించింది. ప్రయివేటు రంగంలోని ఓ కంపెనీ ఈ రంగంలో ప్రవేశించడం, భారీగా పెట్టుబడులు పెట్టడం ఇదే తొలిసారి అని తెలుస్తోంది. కర్నాటకలోని పాదుర్‌లో రూ.5,700 కోట్ల వ్యయంతో ఎస్‌పిఆర్ యూనిట్‌ను నిర్మించనున్నట్లు వెల్లడించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఎస్‌పిఆర్‌ను నిర్మించాలని నిర్దేశించుకుంది. ఇది భారతదేశం అత్యవసర ముడి చమురు నిల్వలకు గణనీయంగా దోహదపడుతుందని ఆ వర్గాలు భావిస్తున్నాయి. దేశంలో ప్రస్తుతం విశాఖపట్నం, మంగళూరు, పదూర్‌లో ఎస్‌పిఆర్‌లు ఉన్నాయి. వీటిల్లోని నిల్వలు ప్రస్తుతం దేశ అవసరాలను 8-9 రోజుల డిమాండ్‌ను తీర్చగలవు. ఎంఇఐఎల్ యూనిట్ అందుబాటులోకి వస్తే ఇది మరింత పెరగనుంది. ప్రపంచ సరఫరా అంతరాయాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు లేదా ఊహించని డిమాండ్ పెరిగినా దేశ ఇంధన బఫర్‌కు తోడ్పడనుంది. ఈ రిజర్వ్‌ను నిర్మించడానికి ఎంఇఐఎల్‌కు ఐదేండ్లు సమయం పడుతుంది.

## బ్యాంకులు, బీమా సంస్థల పెట్టుబడులను అనుమతించే దిశగా సెబీ




క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. నాన్-క్యాష్, నాన్-అగ్రికల్చర్ కమోడిటీ డెరివేటివ్ మార్కెట్లలో బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, పెన్షన్ ఫండ్స్ పెట్టుబడులను అనుమతించాలని యోచిస్తున్నది.ఈ క్రమంలోనే ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని చూస్తున్నట్టు బుధవారం సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. కాగా, నాన్-క్యాష్ సెటిల్డ్, నాన్-అగ్రికల్చరల్ కమోడిటీ డెరివేటివ్ కాంట్రాక్టుల్లో ట్రేడింగ్‌కు ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీవో)ను అనుమతించాలన్న ప్రతిపాదననూ పరిశీలిస్తున్నట్టు ఇక్కడ ఎంసీఎక్స్ నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన చెప్పారు. ఆర్థిక వ్యవస్థలో కమోడిటీ డెరివేటివ్ మార్కెట్లు కీలకపాత్ర పోషిస్తాయన్న పాండే.. ప్రపంచ స్థాయిలో ధరలను అనుసరించే స్థాయి నుంచి ఆ ధరలను నిర్ణయించే స్థాయికి భారత్ ఎదగాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. ఇక డిసెంబర్‌కల్లా కాంప్లియెన్స్ రిపోర్టుల కోసం కామన్ రిపోర్టింగ్ మెకానిజంలో కమోడిటీ-స్పెసిఫిక్ బ్రోకర్లనూ సమ్మిళితం చేయనున్నట్టు పాండే ఈ సందర్భంగా తెలియజేశారు.

## మోటీ మాయాజాలం.. ఫైనల్లో గయానా అమెజాన్ వారియర్స్




ఇమ్రాన్ తాహిర్ నేతృత్వంలోని గయానా అమెజాన్ వారియర్స్ కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఎడిషన్ ఫైనల్స్‌కు చేరింది. భారతకాలమానం ప్రకారం ఇవాళ (సెప్టెంబర్ 18) ఉదయం జరిగిన తొలి క్వాలిఫయర్‌లో ఆ జట్టు సెయింట్ లూసియా కింగ్స్‌పై 14 పరుగుల స్వల్ప తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన గయానా.. తబ్రేజ్ షంషి (4-0-33-3), డేవిడ్ వీస్ (3-0-14-2), అల్జారీ జోసఫ్ (3-0-34-2), తైమాల్ మిల్స్ (3.5-0-38-2), రోస్టన్ ఛేజ్ (2-0-15-1) ధాటికి 19.5 ఓవర్లలో 157 పరుగులకు ఆలౌటైంది.  గయానా ఇన్నింగ్స్‌లో బెన్ మెక్‌డెర్మాట్ (34), షాయ్ హెప్ (32) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. ఆఖర్లో రొమారియో షెపర్డ్ (8 బంతుల్లో 21బీ 2 ఫోర్లు, సిక్స్), ప్రిటోరియస్ (8 బంతుల్లో 17బీ 2 ఫోర్లు, సిక్స్) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో గయానా గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది.

**మోటీ మాయాజాలం**

అనంతరం 158 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన లూసియా కింగ్స్.. గుడకేశ్ మోటీ మాయాజాలం (4-0-30-4) దెబ్బకు 19.1 ఓవర్లలో 143 పరుగులకే చాపచుట్టేసింది. ఇమ్రాన్ తాహిర్ (4-0-22-2), ప్రిటోరియస్ (4-0-24-2), రొమారియో షెపర్డ్ (4-0-36-1), హస్నన్ ఖాన్ (2.1-0-21-1) కూడా లూసియా కింగ్స్‌ను డ్యామేజ్ చేశారు. గయానా బౌలర్ల ధాటికి ఓ దశలో లూసియా కింగ్స్ ఇన్నింగ్స్ 100లోపే ముగుస్తుందని అనుకున్నారు. అయితే ఖారీ పియెర్ (29 బంతుల్లో 50బీ 3 ఫోర్లు, 5 సిక్సర్లు), తైమాల్ మిల్స్ (18 బంతుల్లో 30బీ 4 ఫోర్లు, సిక్స్) వీరోచితంగా పోరాడి గాయానా శిబిరంలో ఓటమి భయం పుట్టించారు. మోటీ పియెర్‌ను.. హస్నన్ ఖాన్ మిల్స్‌ను ఔట్ చేయడంతో లూసియా కింగ్స్ పోరాటం ముగిసింది. ఈ మ్యాచ్‌లో ఓడినా లూసియా కింగ్స్‌కు టైటిల్ రేసులో ఉండేందుకు మరో అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ 20న జరిగే క్వాలిఫయర్-2లో ట్రిన్‌బాగో నైట్‌రైడర్స్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు సెప్టెంబర్ 22న జరిగే ఫైనల్లో గయానాతో అమీతుమీ తేల్చుకుంటుంది.

# సైగల భాష అందరూ నేర్చుకోవాలి

**ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలి:**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** సైగల భాష అందరూ నేర్చుకోవాలని ప్రపంచమంతా యూనివర్సల్ గా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి వారోత్సవాలు ఈనెల 22 నుండి 28 వరకు నిర్వహించనున్నారు. విద్యానగర్లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి దినోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భాషలు లేని కాలంలో సైగల ద్వారానే కమ్యూనికేషన్ ఉండేదని తెలిపారు. అందువల్ల సైన్ లాంగ్వేజిని చిన్నచూపు చూడొద్దని అన్నారు. ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజి ఉండడం ద్వారా అంతర్జాతీయంగా దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. దివ్యాంగుల భావాలను అర్థం చేసుకొని వారితో మెరుగైన కమ్యూనికేషన్ ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ద్వారా అధికారులకు, ఉత్సాహం ఉన్నవారికి సైన్ లాంగ్వేజి నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ భాష నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ సర్వీసులో ఒకసారైనా అంధుల, బధిరుల పాఠశాలల్లో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు ఇదివరకే టైలరింగ్, రైటింగ్ వంటి స్కిల్స్ లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, డ్రాయింగ్, మొబైల్ రిపేరింగ్ వంటి రంగాల్లో కూడా వీరికి శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. చట్టం ప్రకారం దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటివి అందజేయాలని తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కచ్చితంగా అమలుపరచాలని అన్నారు. దివ్యాంగుల చట్టాలను వారికి వివరించేందుకు ఉపాధ్యాయులు, అధికారులు ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కరీంనగర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇండియన్ సైన్ లాంగ్వేజ్ నేర్చుకోవడంతోపాటు అధికారులకు నేర్పించడం మంచి విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి బాధ్యులు డాక్టర్ హిమాన్షు, ప్రియాంక, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జి సి డి ఓ కృపారాణి, తహసిల్దార్ నరేందర్, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు.




# కిషోర బాలికల సంఘాల ఏర్పాటు ప్రక్రియ గురించి దిశా నిర్దేషం

**సిద్దిపేట :** 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు వయసు గల కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పాఠశాల ఇంటర్మీడియట్, లేబర్, ఇండస్ట్రీస్, మెడికల్ మరియు హెల్త్, శిశు సంక్షేమ శాఖ మరియు సంబంధిత ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు. జిల్లాలో కిషోర బాలికల సంఘాల ఏర్పాటు ప్రక్రియ గురించి దిశా నిర్దేషం చేశారు. కిషోర బాలికల సంఘాల ఏర్పాటుతో ఎన్నో సామాజిక రుగ్మతలను రూపు మాపవచ్చని పేర్కొన్నారు. 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు జీవితంలో అత్యంత కీలక దశ అని, ఈ దశలో సరైన మార్గదర్శకం ఇస్తే కౌమార బాలికలు సమాజానికి దారి దీపము అవుతారని అన్నారు. బాల్యవివాహాలు, చదువు మానేయడం, రక్తహీనత, పోషకఆహార లోపం, వేధింపులు వంటి ఎన్నో సవాళ్లు కౌమార దశలో బాలికలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి బాలికకు అవకాశాలు కల్పించడమే నిజమైన సాధికారత అని స్పష్టం చేశారు. డిఆర్డిఓ, డిడబ్లుఓ లు ఈ సంఘాల ఏర్పాటులో భాగస్వాములు కావాలని, ఇలాంటి సంఘాల ద్వారా బాలికల సమస్యలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. కిశోర బాలికల భద్రత, పోషకాహారం, ఆరోగ్యం, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనలో ఈ సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ, అటవీ ప్రాంతాల బాలికల సమస్యలు వేర్వేరుగా ఉంటాయని, వాటి స్వభావానుసారం నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమాజంలో వ్యాపిస్తున్న అనేక రుగ్మతలకు రూపుమాపగలిగే శక్తి కిశోర బాలికలలో ఉందని, వీరిచే సంఘాలు ఏర్పాటు చేసి వీటిని బలోపేతం చేస్తే బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని అన్నారు. గ్రామాల వారీగా ఎస్ ఇ ఆర్ పి, ఏపిఎం లు,సిసి లు,మరియు వివో ఏ లు, ఈ సంఘాలను ఏర్పాటు చేయాలని అదే విధంగా జిల్లా అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఈ సమావేశం లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, అదనపు డిఆర్డిఓ సుదీర్, డీఎంహెచ్వో, జిఎం ఇండస్ట్రీస్ గణేష్ రామ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి, లేబర్ ఆఫీసర్ శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు టి.రేణుక, వాసుదేవ్, విద్యాసాగర్, డాకయ్య, రాకేశ్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటన

## పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

**కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విస్తృతంగా పర్యటించారు. కలెక్టరేట్లో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొన్నారు. 1948 సెప్టెంబర్ 17న నిరంకుశ పాలన నుండి ప్రజా పాలనకు అంకురార్పణ జరిగిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. అనంతరం ములకలపల్లిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, తెల్లం. వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు,ఐటీడీఎ పీవో రాహుల్ తో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కలిసి సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారి ఆరోగ్య సంరక్షణపై సమీక్షించారు. విద్యార్థుల కోసం డైట్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. 'స్వస్థ నారీ, సశక్త పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు హెల్త్ కార్డులు ఇస్తారని, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



# ఆరోగ్యశ్రీపై సమీక్ష జరపాలి మండలి ఛైర్మన్ గుత్తా



**నల్గొండ :** నల్గొండ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయం లో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియా మిత్రులతో చిట్ చాట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుత్తా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య ,వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వైద్య రంగానికి ప్రభుత్వం ప్రతి ఏటా దాదాపు 1200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. అలాగే ఆరోగ్య శ్రీ, సీఎంఆర్ఎఫ్ పథకాలపై మరోసారి సమీక్ష నిర్వహించాలని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య వసతులు తక్కువగా ఉండటం కారణంగా పేదలకు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స కోసం ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేసారు. కానీ నేడు తెలంగాణలోని 32 జిల్లాల్లో ప్రభుత్వ హాస్పిటల్స్ నిర్మించడం జరుగుతుంది. అలాగే హైదరాబాద్ పట్టణంలో మరో నాలుగు పెద్ద ప్రభుత్వ హాస్పిటల్స్ నిర్మాణంలో ఉన్నవి . ఈ ప్రభుత్వ హాస్పిటల్స్ ని అభివృద్ధి చేసి , ఆయా హాస్పిటల్స్ లో పని చేసే డాక్టర్స్ కి ప్రోత్సహకాలు ఇచ్చి మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను . హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లా కేంద్రాల్లోని హాస్పిటల్స్ ని బలోపేతం చేయాలి. ప్రైవేట్ హాస్పిటల్ కి ఆరోగ్యశ్రీ నిధులను ఇవ్వాల్సిన అవసరం అప్పుడు ఉండదు. ఆరోగ్యశ్రీ , సీఎంఆర్ఎఫ్ నిధులను ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడానికి వినియోగిస్తే బాగుంటుంది అని నా అభిప్రాయం. ఫీజు రియంబర్స్ మెంట్ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ స్కూల్ లు , కాలేజిలు , ప్రభుత్వ విద్యాసంస్థలు మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రభుత్వ హాస్పిటల్స్ లో , ప్రభుత్వ విద్య సంస్థలలో పని చేసే ఉద్యోగులు బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాలను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

# అవన్నీ పూకార్లే : రాజ్ గోపాల్ రెడ్డి

**నల్గోండ :** తనపై మీడియాలో, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను పుకార్లను ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కొన్ని చానల్లో సోషల్ మీడియాలో నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బ తినే విధంగా తప్పుడు వార్తలు వస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఆంధ్రజ్యోతి పేపర్ ని తలపించేలా అందజ్యోతి అనే పేరుతో ప్రింట్ చేసి కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదన్న రాజగోపాల్ రెడ్డి అనే శీర్షికన నేను అనని మాటలు అన్నట్లు ప్రచురిస్తున్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి మొట్టమొదటి అసెంబ్లీలో ప్రస్తావించిందే నేను. నాకు మంత్రి పదవి రానందుకు రేవంత్ రెడ్డి గారి పైన, ప్రభుత్వం పైన నేను అనని మాటలను అన్నట్టు తప్పుడు కథనాలను సృష్టించి అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. నా పైన వచ్చే తప్పుడు వార్తలను అబద్దాలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఒకసారి ఎంపీగా ఒకసారి ఎమ్మెల్సీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాకు కాంగ్రెస్ పార్టీ అన్న సోనియా గాంధీ, అన్న రాహుల్ గాంధీ గారు అన్నా ఎంతో అభిమానమని అన్నారు. మా కుటుంబమే కాంగ్రెస్ పార్టీ నేపథ్యం . నేను రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతున్నానని తప్పుడు వార్తలు రాస్తున్నారు. కొందరు గిట్టని వ్యక్తులు నా ప్రతిష్ట దెబ్బతీయడానికి సోషల్ మీడియా ద్వారా అవస్తవాలు పుకార్లు ప్రచారం చేస్తున్నారు . దయచేసి తెలంగాణ సమాజం పుకార్లను నమ్మకండి. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కొన్ని సందర్భాలలో అంతర్గతంగా బహిర్గతంగా ఈ విధంగా చేస్తే బాగుంటుంది అని కొన్ని వేదికల్లో చెప్పడం జరిగింది. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో కొంతమంది అనుకూలంగా మార్చుకున్నారని అనుమానాలు ఉన్నాయి. భూ నిర్వాసితుల విషయంలో కూడా తగిన పరిహారం ఇచ్చి న్యాయం చేస్తే బాగుంటుంది అని నా అభిప్రాయం చెప్పాను. ఈరోజు కూడా నేను గుంటూరు ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరవ్వడానికి వెళ్తుంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని కలవడానికి వెళ్తున్నాడని పుకార్లు సృష్టిస్తున్నారు. నేను గుంటూరు వెళుతున్నాను అంటే మా నియోజకవర్గంలో నుంచి కూడా కొంతమంది నాయకులు నాతో వస్తా అన్నారు. నేను మా నాయకులు కలిసి గుంటూరులో ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత అటు నుండి విజయవాడ వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకొని వద్దామని వెళ్తున్నాం. దానికి నేను జగన్ ని కలవడానికి వెళ్తున్నానని దుష్ప్రచారం

## మీర్ పేటలో షూ షాప్‌లో ఘోర అగ్ని ప్రమాదం.. లక్షల్లో నష్టం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మీర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లెల్లగూడ మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీశ్రీ ఫుట్‌వేర్ దుకాణంలో గురువారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. స్వాగత్ గ్రాండ్ బిల్డింగ్ సెల్లర్‌లో ఉన్న ఈ షాప్‌లో షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగినట్టు ప్రాథమిక విచారణలో తేలింది. సుమారు రూ.25 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు. ఉదయం 4:30 గంటల సమయంలో దుకాణం నుంచి మంటలు, పొగలు కనిపించడం స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. స్థానికు సమాచారం అందుకున్న వెంటనే మీర్ పేట పోలీస్, ఫైర్‌సర్వీస్ సిబ్బంది రెండు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకుని దాదాపు రెండు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయని షాపు యజమాని శ్రీనివాస్ చెప్పారు. అగ్నిమాపక అధికారి రామచంద్రరావు మాట్లాడుతూ..."దుకాణంలో మండే స్వభావం ఉన్న పదార్థాలు అధికంగా ఉండటంతో మంటలు అదుపు చేయడంలో ఆలస్యమైంది. దుర్ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదు" అని తెలిపారు.

## కలెక్టర్ పై ఎంపీ ఆగ్రహం


**అదిలాబాద్ :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ శ్రీహర్షపై ఫైర్ అయ్యారు. కలెక్టర్ వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు. రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి, ఎయిర్ పోర్ట్ వివరాలు అడిగితే లేవు అనే నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం,సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే స్పందించకపోవడం మెసేజ్‌లు చేసిన రిప్లై ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభోత్సవం వేళ ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మాతృవందన పథకం కింద ప్రసూతి ప్రయోజనాలను మహిళలకు వివరించారు. మహిళలు ఈ కార్యక్రమన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రికి అంబులెన్స్ అవసరం ఉందని ఎంపీని కోరారు. దీంతో తప్పకుండా ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా అంబులెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తర్వాత పక్కనే కొత్తగా నిర్మిస్తున్న ప్రధాన ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. బిల్డింగ్ పనులు ఎలా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే ప్రజా సమస్యలపై సమాచారం అందిస్తే ఎందుకు స్పందించడం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ఎంపీ ప్రశ్నించారు. రామగుండం ఎయిర్ పోర్ట్,ఇూఎ ఆస్పత్రి వివరాలు అడిగితే ఎందుకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎంపీ హోదాలోనే వివరాలు అడిగితే ఇవ్వలేదంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రజల ద్వారా ప్రజల కోసం ఎన్నికైన తాను ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాసేవ చేసేందుకే ఎంపీగా ఉన్నానని కలెక్టర్ పై మండిపడ్డారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలనేది రిక్వెస్ట్ కాదని కలెక్టర్ గా మీ బాధ్యత అని గుర్తుకు చేశారు. ఎవరైనా ఎంపీ చెప్పిన పనులకు చేయొద్దని నిబంధనలు ఏమైనా పెట్టారా అని కలెక్టర్ ను ప్రశ్నించారు. దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష కి ఏమి సమాధానం ఇవ్వాలో నోటి నుంచి మాట రాలేదు. వెంటనే అక్కడి నుంచి వెనుతిరిగి వెళ్ళిపోయారు.

## రిసెప్షన్ ఖర్చుతో రైతులకు ఉచిత యూరియా

**హైదరాబాద్ :** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుమారుడి వివాహం ఈ మధ్య జరిగింది. వివాహాన్ని సింపుల్‌గా చేసుకున్న ఎమ్మెల్యే పెళ్లి విందును మాత్రం గ్రాండ్‌గా ఇవ్వాలని నిర్ణయించారు. కానీ తన నియోజకవర్గంలో రైతులు పడుతున్న ఇబ్బందులు చూసి కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆయన వైరల్‌గా మారారు. ఎమ్మెల్యే కుమారుడి విందుకు అయ్యే ఖర్చును రైతులకు అందజేస్తే ఎలా ఉంటుందని ఆలోచించారు. ప్రస్తుతం ప్రతి ప్రాంతంలో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగని ఆయనే యూరియా కొని రైతులకు ఇస్తే రాజకీయంగా విమర్శలు ఎదుర్కొనే అవకాశం ఉంది. అందుకే ఆయన ఆ డబ్బులు ప్రభుత్వానికి ఇవ్వాలని భావించారు. అనుకున్నట్టుగానే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రిని కలిశారు. తన మనసులో మాట చెప్పారు. తన కుమారుడు ప్రసన్నను, కోడలు వెన్నలతో వెళ్లి ముఖ్యమంత్రికి చెక్ అందజేశారు. విందు కోసం రెడీ చేసుకున్న రెండు కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డికి ఇచ్చారు. తన నియోజకవర్గంలోని రైతుల కోసం 2 కోట్లను ఖర్చు చేయాలని విజ్ఞప్తి చేశారు. లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందజేయాలని కోరిన ఎంఎల్ఏ కోరారు. మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని భావించిన ఎంఎల్ఏ లక్ష్మారెడ్డి దాన్ని రద్దు చేసుకున్న విషయం తెలిసి రేవంత్ రెడ్డి ఆశ్చర్యపోయారు. రిసెప్షన్ డబ్బును రైతుల కోసం ఖర్చు చేయాలనే ఆలోచనను అభినందించారు. రైతుల ఆశీస్సులు నూతన దంపతులపై ఉంటాయని ఆకాంక్షించారు. ఆయన కూడా వారిని ఆశీర్వదించారు.

## అయిల్ ఫామ్ సాగులో మరో ముందడుగు:

**మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట :** అయిల్ ఫామ్ సాగు కు అంతర పంట సాగు ప్రాధాన్యతఅంతర పంట సాగు తో అధిక లాభాలు.అయిల్ ఫామ్ సాగు కు మీరే బ్రాండ్ అంబాసిడర్లు..అనుభవం ఉన్న రైతులు అయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించండికోకో, వక్క పంట సాగు ఎంతో మేలు చేస్తుంది.అయిల్ ఫామ్ తోటలో ఆంతర పంట కోకో సాగుకు ఎకరాకు 12వేలు రాయితి.అయిల్ ఫామ్ సాగు చేసిన రైతు లతో టెలికాన్ఫరెన్స్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.అయిల్ ఫామ్ సాగు లో అంతర్ పంట వేయడం వలన ఎంతో మేలు జరుగుతుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఇటీవల అశ్వరావు పేట కు వెల్లి అయిల్ ఫామ్ సాగు లో అంతర్ పంట సాగు అయిన కోకో వక్క పంటలను సందర్శించిన రైతు లతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు. అయిల్ ఫామ్ సాగు చేయడం ఎంతో మేలు జరిగిందని మీరు అయిల్ ఫామ్ సాగు చేసి నాల్గు సంవత్సరాలు గడిచిందని వాటి ఫలితాలు కండ్ల ముందు చూడటం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఇంపోర్ట్ డ్యూటీ ని 28% ఉంటే దాన్ని 18% కి తగ్గించింది దీని బీజేపీ ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు. మీకు అయిల్ ఫామ్ సాగు లో ఎంతో అనుభవం ఉందని మీరు ఎంతో మంది రైతులకు స్పూర్తి, ఆదర్శం మని చెప్పారు. ఇంకా మరికొంత మంది రైతు లకు మీ కల్ల ముందు జరిగిన ప్రత్యక్ష లాభాన్ని ఇతర రైతులకు అవగాహన కలిపించాలని సూచించారు. అశ్వరావు పేటకు అయిల్ ఫామ్ లో అంతర పంట సాగు తో ఎలాంటి ప్రయోజనం ఉందని మీరు చూసి వచ్చారు. అయిల్ ఫామ్ లో కోకో సాగుకు ఎకరానికి 12వేల రాయితి ఉందన్నారు అదనంగా 80 వేల నుండి లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోకో పంట వేస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు అంతర్ పంట సాగు ని వేసుకువాలని సూచించారు.. ఇది అయిల్ ఫామ్ సాగు కు మరో ముందడుగని, అయిల్ ఫామ్ సాగుని మరింత ప్రోత్సహించాలని మిరే అయిల్ ఫామ్ బ్రాండ్ అంబాసిడర్లని చెప్పారు. రైతు లకు మేలు చేసే దిశగా అయిల్ ఫామ్ సాగు విస్తరణ పెంచే అడుగులు వేయాలని సూచించారు. రైతు లకు మేలు జరిగే ఈ పంట కు రైతు లకు ఎల్లప్పుడూ నా సహాయ సహకారం ఉంటుందని చెప్పారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com